WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, ఏప్రిల్ 6, 2025 | సంపుటి - 21 | సంచిక 199 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

## మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనుర కుమార దిసనాయకే



2

## సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# మంచి నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

## అభివృద్ధే సరికొత్త ఆలోచనలు చేస్తున్నాం

- విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు
- ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి
- జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం
- ఆయన జీవితం అందరికీ ఆదర్శనం

2లో..

**అమరావతి (నినాదం):** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తు న్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధా నంలో మార్పు రావాలని సిఎం కోరారు. దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబా బు పర్యటించా రు.ముప్పాళ్లలో నిర్వహిం చిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ–4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయు కుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు



## పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

- కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు
- మెప్మా వెబ్ సైట్, మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి




2

## మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

- వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్
- సభకు ఎందుకు రాలేదో ప్రియాంక చెప్పాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు



2

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

- అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ
- బిజెపి ఎంపి లక్ష్మణ్



2

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరా టం చేస్తోందని, మిగతా పార్టీ లన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిరదని ఆరోపించా రు. కాంగ్రెస్, బీఆర్ఎస్

## తొలిసారి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన

హిందూ గ్రామం పునాది రాయి వేసిన పండిట్ ధీరేంద్ర శాస్త్రి



బాగేశ్వర్ ధామ్ పీఠ్ అధిపతి పండిట్ ధీరేంద్ర శాస్త్రి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేశం లోని మొట్టమొదటి హిందూ గ్రామ నిర్మాణ పనులను ఆయ న ప్రారంభించారు. రెండేళ్ల తర్వాత దేశంలోనే తొలి

వివరాలు 2లో..

# పారిశ్రామిక చూపు తెలంగాణ వైపు

- రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో..



**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరే బియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్‌లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపు న పారిశ్రామికవేత్తలను ప్రోత్సహి స్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభు త్వం కృషి చేస్తోందని వెల్లడిరచారు. తెలంగాణ ఎంఎస్ఎం ఈలు ప్రపంచ స్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబ డులకు 6 అంతర్జాతీయ కంపె నీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా

## హెపాటైటిస్ పరీక్షల నిర్ధారణ

205మందికి పాజిటివ్ రిజల్ట్స్



వివరాలు 2లో..

## పిఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

- టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు
- ఒకానొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు



## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం



# శ్రీరామం సర్వ శ్రేయస్కరం

## ఉత్సాహం మధ్య కళ్యాణోత్సవాలు

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రా చలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవా యితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామ తీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నా యి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంత మంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్ర మాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

- సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు
- పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం
- ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం

**భద్రాచలం, (నినాదం):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడు కలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్స వానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రా చలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరు డ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యా యి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం

వివరాలు 2లో..

## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు



- నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
- నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం

శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభి షేకాలు, పూజలు నిర్వహించనున్నారు.

## ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

- అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటెయ్యండి
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



వివరాలు 2లో..

## క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన విద్యార్థి

మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో ఘటన




**హైదరాబాద్, (నినాదం):** ''హార్ట్ ఎటాక్'' ఒకప్పుడు వయస్సు మళ్లిన వారికే ఎక్కువగా వచ్చేది..కానీ ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుం డా..పిల్లల నుంచి పెద్దల వరకు

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక


## సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ - విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు



2లో..

**హైదరాబాద్, (నినాదం):** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశం లో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావే శానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి

మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్‌లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి , వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, తదితరులు నివాళి అర్పించారు.



బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి...

## పారిశ్రామిక చూపు తెలంగాణ వైపు

మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్

హైదరాబాద్: స్వాతంత్య్ర సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన, వర్ణ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న బాబు జగ్జీవన్ రామ్, అనంతర స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, టెలి కమ్యూనికేషన్స్, వ్యవసాయం, దేశ రక్షణ వంటి శాఖలకు వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన వారి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.

## హెపాటైటిస్ పరీక్షల నిర్ధారణ

కోనసీమ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో హెపాటైటిస్ బీ, సీ వైరస్ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ర్యాండమ్ గా 2, 197 మందికి పరీక్షలు చేయగా.. 205 మందికి పాజిటివ్ వచ్చింది. అయితే, ర్యాండమ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన వారికి అమలాపురంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఏలిసా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక నుంచి ర్యాండమ్ గా కాకుండా గ్రామంలో అందరికి టెస్ట్ లు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కాగా, గ్రామంలో దాదాపు 15 వేల జనాభా ఉంది. ఇక, హెపా-టైటిస్ బీ, సీ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటే కాలేయంపై ప్రభావం చూపిస్తుందని వైద్యులు తెలిపారు. లైంగిక సంపర్కం, బ్లడ్ ట్రాన్స్ ఫర్, సూదులు, సిరంజీల ద్వారా హైపాటటీ-స్ వైరస్ వ్యాప్తి చెందుతుందని వెల్లడిరచారు. ఈ కేసులు విస్తరించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## పిఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

అమరావతి : పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

**విజయవాడ, (నినాదం):**
ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడిరచారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

# శ్రీరామం సర్వ శ్రేయస్కరం

కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు.శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నదితీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠ రాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. ఆదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది.

## మంచి నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడిరచారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. . రాష్టాభి9వృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్టాభి9వృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు.


## ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

**హైదరాబాద్, (నినాదం):** తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి

వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడిరచాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విభేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

**హైదరాబాద్, (నినాదం):** దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శని వారం తన నివాసంలో ఆమె మీడియా తో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా దుమ్మా కొట్టా రని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్బంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహు ల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓట ర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుం టే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీ లకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజ మని తేలిపోయిందన్నారు. దేశంలో మైనా ర్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు- వెళ్లా రు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడ లేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచ డం



కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిరదని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడిరచేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు.

## హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక


రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండిరగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడిరటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## తొలిసారి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన

బాగేశ్వర్ ధామ్: హిందూ గ్రామాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఈ గ్రామం ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ హిందువులు మాత్రమే నివసిస్తారు. ప్రత్యేకత ఏమిటంటే ఈ గ్రామంలో నివసించే ప్రజల జీవనశైలి ఆధునిక పద్ధతులపై కాకుండా వేద సంస్కృతిపై ఆధారపడి ఉంటుంది. ఈ గ్రామంలో సుమారు వెయ్యి కుటుంబాలకు గృహ వసతి కల్పించబడుతుంది. ఈ గ్రామ నిర్మాణంతో పండిట్ ధీరేంద్ర శాస్త్రి హిందూ దేశాన్ని ఊహించుకుంటున్నారు. ఈ గ్రామం బాబా బాగేశ్వర్ ధామ్ కాంప్లెక్స్‌లో అభివృద్ధి చేయబడుతోంది. హిందూ, సనాతన ధర్మ అనుచరులు ఉన్న ఈ గ్రామానికి బాగేశ్వర్ ధామ్ జనసేవా సమితి భూమిని సమకూరుస్తుందని పండిట్ ధీరేంద్ర శాస్త్రి తెలిపారు. దీన్ని మళ్ళీ అమ్మడం లేదా కొనడం సాధ్యం కాదు. ఈ భూమిలో భవనాలు నిర్మిస్తామని అక్కడ నివసించడానికి కొన్ని ప్రాథమిక కండిషన్స్ ఉంటాయని బాబా చెప్పారు. ఇందులో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే హిందూ గ్రామాలలోకి హిందువులు కాని వారికి ఈ గ్రామంలో ప్రవేశం లేదని ఆయన చెప్పారు. ఈ గ్రామంలో ఇళ్ళు ఒప్పందం ఆధారంగా అందించబడతాయని పండిట్ శాస్త్రి వివరిస్తున్నారు. హిందూ గ్రామం పునాది రాయి వేసిన పండిట్ ధీరేంద్ర శాస్త్రి మాట్లాడుతూ హిందూ దేశం..కల హిందూ గ్రామం నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా భారతదేశం చివరికి హిందూ దేశంగా ఎలా మారుతుందో ఆయన వివరించారు. హిందూ కుటుంబాలు, హిందూ సమాజం, హిందూ గ్రామాలను సృష్టించిన తర్వాత, హిందూ తహసీళ్ళు, హిందూ జిల్లాలు, హిందూ రాష్ట్రాలు ఏర్పడతాయని శాస్త్రి అన్నారు. దీని తరువాత మన దేశం హిందూ దేశం అన్న భావన కలుగుతుంది అప్పుడు హిందూ దేశం కల నెరవేరుతుందని అన్నారు.

## క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన విద్యార్థి

హార్ట్ ఎటాక్ కారణంగా ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలా హార్ట్ ఎటాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. జిమ్‌లో వర్కౌట్ చేస్తూ పడిపోవడం, పెళ్లి భరత్‌లో డ్యాన్సలు చేస్తూ గుండెపోటుతో ప్రాణాలు వదలడం వంటి ఘటనలు మనం చాలానే చూస్తున్నాం. అప్పటి వరకు అందరితో సరదాగా నవ్వుతూ గడిపిన వారు క్షణాల్లో నేల కూలి ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ కాలేజ్‌లో చోటుచేసుకుంది. సీఎంఆర్ కాలేజ్‌లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ స్టూడెంట్ క్రికెట్ ఆడుతూ గుండె పోటుతో గ్రౌండ్‌లోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఖమ్మం జిల్లాకు చెందిన వినయ్.. మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే క్రికెట్ ఆడుదామని స్నేహితులతో కలిసి కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లారు. అందరూ కలిసి సంతోషంగా క్రికెట్ ఆడుతూ ఉన్నారు. అయితే గ్రౌండ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వినయ్.. ఒక్కసారిగా ఛాతీలో నొప్పితో కుప్పకూలిపోయాడు. వెంటనే గ్రౌండ్‌లో ఉన్న స్నేహితులంతా వినయ్ దగ్గరకు వచ్చారు. వినయ్‌కు సీపీఆర్ చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో.. వినయ్‌ను సమీపంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వినయ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. అప్పటిదాకా సరదాగా తమతో కిక్రెట్ ఆడిన ఫ్రెండ్ కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు. క్రికెట్ ఆడుతూనే వచ్చి..స్నేహితుడు చావు చూడాల్సి వచ్చిందేనని ఆవేదన వ్యక్తం చేశారు.



# సర్కార్ సన్నబియ్యం.. మురుస్తున్న జనం..

- గ్రామీణ ప్రాంతాలలో సన్నబియ్యం కోసం క్యూ కడుతున్న ప్రజలు
- వేడుకలా సన్నబియ్యం పంపిణీ



**కోదాడ (నినాదం):** సన్నబియ్యం నిజంగానే పేదోడి కడుపు నింపే పథకం... ఇన్నాళ్లు దొడ్డు బియ్యం తినలేక అమ్ముకుంటున్న పేదలకు ఇప్పుడు ఆ అవసరం లేదు. ఎందుకంటే ప్రభుత్వమే సన్నబియ్యం ఇంటింటికి పంపిణీ చేస్తుంది. దీంతో ప్రతి పేదవాడు ఇక పస్తులు ఉండాల్సిన అవసరం లేదు. పేదలకు సన్నబియ్యం అందిస్తామని గతం ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు చేయలేదు. సాధారణ ఎన్నికల్లో పేదలకు సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో వచ్చి సంవత్సరన్నరకాలంలో రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేపట్టారు. ఉగాది పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేపట్టగా ఈ నెల రెండు నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తుండగా లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం నెలకొంది. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు సన్న బియ్యం పంపిణీ వేడుకల చేపట్టారు సన్న సన్న బియ్యం ద్వారా గతంలో జరిగిన పిడిఎఫ్ బియ్యం అక్రమ దందాకు అడ్డుకట్ట పడినట్లేనని అధికారులు భావిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో ముఖ్యమంత్రి లబ్దిదారింట్లో భోజనం చేయనున్నట్లు, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేయాలని సన్న బియ్యం సరఫరాలు అలసత్వం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో ఆదేశించారు. సన్న బియ్యం సక్రమంగా అందరికి అందేలా చూడాలని చూపించారు దీంతో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపినని వేడుకల చేసారు. రేషన్ కార్డుదారులు సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద క్యూ డతున్నారు. శనివారం రాత్రి 8 గంటల వరకు బియ్యం కోసం షాపుల వద్ద వేచి ఉండి మరీ బియ్యం తీసుకుని వెళ్లారు.

**సూర్యాపేట జిల్లాలో 4 బియ్యం నిల్వల గోదాములు**

సూర్యాపేట జిల్లాలో రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం నాలుగు ప్రాంతాల్లో ఎంఎల్ఎస్ (మండల లెవల్ స్టాక్) పాయింట్లను ఏర్పాటు చేసింది. సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో ఎంఎల్ఎస్ పాయింట్లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్‌దుకాణాలు, 3,05,564 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో సుమారు 8.79లక్షల మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతి నెలా సుమారు 4,750 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీచేస్తున్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్‌కార్డుల వివరాలు**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 మండలాలలో 10,07,011 కార్డులు ఉండగా 29,82,694 యూనిట్లకు గాను 19 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల కేటాయిస్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4.66.008 కార్డులు, సూర్యాపేటలో 3,24,172 కార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,831 కార్డులు ఉన్నాయి. గత నవంబర్లో చేపట్టిన ఇంటింటి సర్వేలో 27,753 కార్డులు లేని వారిగా గుర్తించారు. కాగా మండలానికి ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గత నెల జనవరి 26న 7986 మందిని రేషన్ కార్డులకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4976 సూర్యాపేట జిల్లాలో 2100 భువనగిరి జిల్లాలో 910 కుటుంబాలను రేషన్ కార్డుల కోసం ఎంపిక చేశారు. కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ అలా కాలేదు. దీంతో కొత్త కార్డుదారులు బియ్యం కోసం రేషన్ షాపులో కెళ్ళి నిరాశగా వెనుక తిరుగుతున్నారు. నూతన రేషన్ కార్డులు కూడా త్వరితగతిన ప్రభుత్వం అందజేస్తే మరి కొంతమంది నిరుపేదలకు సన్న బియ్యం అందుతాయి. ప్రభుత్వ లక్ష్యం కూడా పూర్తిస్థాయిలో నెరవేరుతుంది.

### ఎన్నడూ లేనంత సంతోషంగా ఉంది..



మాలాంటి పేద కుటుంబాలకు సన్నబియ్యం అన్నం రోజూ తినే అదృష్టం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు. రేషన్‌షాపువద్ద గతంలో బియ్యం కోసం వెళితే, నిమిషాల్లో ఇచ్చేవారు. ఎవరూ తీసుకోకపోవడంతో తీసుకునేవాళ్లకి వెంటనే ఇచ్చేవాళ్లు. ఈ రోజు రేషన్‌షాపు వద్ద కిక్కిరిసిఉంది. బియ్యం తీసుకోవడానికి దాదాపు రెండు గంటలు పట్టింది. మేం తీసుకున్న బియ్యం బాగున్నాయి. అన్నం చాలా బాగా అయింది. మాకు బియ్యం కొనే బాధ తప్పింది.

– ఉయ్యాల వెంకటరమణ, ఖానాపురం గ్రామం, అనంతగిరి మండలం

### సన్నబియ్యం అన్నం బాగుంది..



మాకు రేషన్‌బియ్యం కింద సన్నబియ్యం వచ్చాయి. మేం వ్యవసాయ కూలీలం. మాకు రేషన్‌కింద ఇచ్చిన బియ్యంతో అన్నం బాగా అయింది. మేం గతంలో మార్కెట్లో కొనే సన్నబియ్యం అన్నం లాగానే ఉంది. ప్రభుత్వమే ఉచితంగా సన్నబియ్యం ఇస్తుండడంతో పేదకుటుంబాలకు బియ్యం ఖర్చు మిగిలినట్లే...

– సుందరి సుజాత, అమీనాబాద్, అనంతగిరి


**UNITY Small Finance Bank**

**Unity Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1) అన్సారి ట్రేడర్స్, 2) టి ఎండి ఖాసీం, 3) ఫర్హాన బేగం రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005015170 స్వాధీనత రకం : లాంఛన ప్రాయంగా స్వాధీనతా తేది : 04.04.2025 | డిమాండ్ నోటీసు తేది : 06.01.2025, తేది : 03.01.2025 నాటికి రూ.52,19,763.10 (రూపాయలు యాభై రెండు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల అరవై మూడు మరియు పైసలు పది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ :** రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పటాన్‌చెరు, పాటిఘణపూర్ గ్రామ పంచాయతీ క్రింద సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, పాటిఘణపూర్ గ్రామం వద్ద సర్వే నెం.223, 224 మరియు 225 లలో 267 చ.గ.లు లేదా 223.2 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.117 ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు : (తనఖా దాక్యుమెంట్ల ప్రకారం) తూర్పు : పొరుగువారి ఓపెన్ ల్యాండ్, పడమర : ప్లాట్ నెం.119 & 120, ఉత్తరం : పొరుగువారి ఓపెన్ ల్యాండ్, దక్షిణం: 25' వెడల్పు ప్రతిపాదిత రోడ్. | |
| 1) ఫ్యాషన్ జోన్, 2) దేశం మల్లేష్ గౌడ్, 3) డి. వినయ శ్రీ, రుణ ఖాతా నెం.లు. CFSLHYDLOAN000005001818 & USFBHYDLOAN000005009279 స్వాధీనత రకం : లాంఛనప్రాయంగా, స్వాధీనతా తేది : 04.04.2025 | డిమాండ్ నోటీసు తేది : 09.01.2025, తేది : 09.01.2025 నాటికి రూ.47,73,000.08 (రూపాయలు నలభై ఏడు లక్షల డెబ్బై మూడు వేల మరియు పైసలు ఎనిమిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ :** రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గ్రామ కంఠం బ్లాక్ నెం.8, ఇం.నెం.8-88 ప్రక్కన 140 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు : (సాంకేతిక వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం) : ఉత్తరం : డి. ఇందిర యొక్క ఓపెన్ ప్లాట్, దక్షిణం : రోడ్, తూర్పు : గ్రామపంచాయతీ రోడ్, పడమర : 2' వెడల్పు రోడ్. | |

తేది: 06.04.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నాఖాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలను చేరవేస్తూ జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా అనుమతి లేని 60 ద్విచక్ర వాహనాలను, 5 ఆటోలు, 9.5 లీటర్ల మద్యం ,17 బీర్లను బాటిల్స్ ను సీజ్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో సిఐ వీర రాఘవులు , రాజశేఖర్, ఎస్ఐలు ఆంజనేయులు, సాయిరాం, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు


- ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న హాజరై భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు శతాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు సేవ చేసిన కుటుంబం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబమని కొనియాడారు. దేశ విదేశాలలో ఉద్యోగ అవకాశాలు వచ్చిన పార్టీ కోసం పనిచేస్తున్న గొప్ప నేత సర్వోత్తమ్ రెడ్డి అని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్లు రాజేందర్, గండూరి రమేష్ ,వేములకొండ పద్మ, కరుణాకర్ రెడ్డి, వాసు, రమేష్, రాంబాబు ,వెంకన్న ,మాణిక్యం, అన్నమయ్య రాము, తదితరులు పాల్గొన్నారు.

## దళిత అభ్యున్నతికి కృషి చేసిన సంఘసంస్కర్త, బాబు జగ్జీవన్ రామ్

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య



**చేవెళ్ల, ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు,దళితుల అభ్యున్నతికై కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త రాజకీయ నాయకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల నియోజవర్గం నవపేట్ పట్టణ కేంద్రంలో చౌరస్తాలో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య స్థానిక నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి మాజీ ఎంపిటీసీ ఇక్బాల్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కరణం రఘు సీనియర్ నాయకులు ఆనందం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్ పులుమద్ది రాములు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ



**మల్హర్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం రేషన్ షాపులలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపేదవాడు సన్నబియ్యంతో కడుపు నిండా బోజనం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నేరడుకొమ్మ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిటీసీ ప్రకాష్ రావు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆవిర్నేని రూపేష్ రావు, ఉపాధ్యక్షులు లింగన్నపేట మురళి, మాజీ ఎంపిటీసీ భూక్యా రాజు నాయక్, మాజీ గ్రామ అధ్యక్షులు లింగయ్య, మాజీ వార్డ్ మెంబెర్స్ లింగన్నపేట శ్రీధర్ , మేకల రాజయ్య , కార్యదర్శి మూజం శంకర్, సీనియర్ నాయకులు మెచ్చినేని ఆగారావు, యూత్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్, సూరినేని రవీందర్ రావు, అవేరేని పురుషోత్తం, ముక్కనవేని ఐలయ్య, బి, స్వామి రావు, రేషన్ డీలర్స్ రమణయ్య, పురుషోత్తం గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా..

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిమాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఒక చిన్న కుటుంబం నుండి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నైపుణ్యాలు పెంపొందించే విధంగా నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, జిల్లాలోని పరకాల నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ బి ఐ అర్సెటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందని, అదేవిధంగా స్టెప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, టాస్క్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరొక టాస్క్ అనేది కూడా ఎస్టాబ్లిష్ చేసుకుంటున్నామని అన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత మఖ్దూమ్ వ్యాఖ్యానం ఆకట్టుకోగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బొట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అకాడమీ, ఇన్ఫినిటీ లెర్న్ 'ఆత్రేయ' ప్రారంభం



- ప్రత్యేకంగా పీ2సీబీజెడ్‌తో నీట్ శక్తివంతం
- ఫలితాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఫిజిక్స్‌సెషన్లు రెట్టింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్ఫారమ్ ఇన్ఫినిటీ లెర్న్, శ్రీ చైతన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోర్సు 'ఆత్రేయ'ను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్తో పాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పీ2సీబీజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తుంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్ లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాల్లో నీట్-యూజీకు దరఖాస్తుదారుల సంఖ్య స్థిరంగా పెరుగుతుంది. 2020లో 15 లక్షల రిజిస్ట్రేషన్ల నుంచి 2024లో 24 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత దశాబ్దంలో శ్రీ చైతన్య అకాడమీ ఒక లక్షకు పైగా డాక్టర్లను తయారు చేసింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీ లాంటి ప్రఖ్యాత వైద్య విద్యా సంస్థలలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీలో 24 శాతం డాక్టర్లు ఈ అకాడమీ నుంచే ఉన్నారు. గత రెండు సంవత్సరాలలో నీట్ ఆల్ ఇండియా ర్యాంకులో ఒకటో ర్యాంకు సాధించిన విద్యార్థులు కూడా ఇక్కడ నుంచే వచ్చారు. శ్రీ చైతన్య అకాడమీ సుస్థిర బోధనా విధానంతో రూపొందించిన ఆత్రేయ 11వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దబడింది. ఇందులో అత్యుత్తమ నీట్ ఫ్యాకల్టీ గైడ్ చేయడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించే అవకాశాలు మెరుగవుతాయి. ఆత్రేయలో విద్యార్థుల ప్రదర్శనను రియల్ టైమ్ లో విశ్లేషణ జరుగుతుంది. విద్యార్థులు ఎదుర్కొంటున్న జ్ఞాన లోపాలను గుర్తించి, వారికి సరిపోయే కస్టమైజ్డ్ అభ్యాస పథకాలను సూచించడంలో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ కోర్సులో ప్రత్యేక ఆకర్షణ పీ2 సీబీజెడ్ ఫీచర్ ద్వారా ప్రతి రోజు ఫిజిక్స్, కెమెస్ట్రీ, బోటనీ, జువాలజీలకు ఒక్కో దానికి ఒక గంట 15 నిమిషాల పాటు నాలుగు క్లాసులు ఉంటాయి. అదనంగా ఫిజిక్స్ ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా ఒక గంట సెషన్ ఉంటుంది. దీంతో విద్యార్థులు నీట్ సంసిద్ధతను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం స్ట్రెస్- రిలీఫ్ వర్క్షాప్స్, కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఇందులో భాగంగా ఉంటాయి, తద్వారా విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్మెంట్ సాధ్యం అవుతుంది.

ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీ చైతన్య గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన మాట్లాడుతూ 'ఆత్రేయ ద్వారా నీట్ కోచింగ్ను కొత్త దిశలో తీసుకెళ్లాం. వ్యక్తిగత గైడెన్స్కు ఆధునిక ఏఐ టెక్నాలజీని మిళితం చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని విప్లవాత్మకంగా మార్చుతున్నాం. మా ఏఐ ప్లాట్ఫామ్లోని రియల్ టైమ్ అనలిటిక్స్, టాప్ నీట్ ఫ్యాకల్టీతో విద్యార్థుల ప్రగతికి తక్షణ పరిష్కారాలు అందించగలుగుతున్నాం. ఇది వారి ఎంబీబీఎస్ కలను నిజం చేయడంలో సహాయపడుతుంది. నీట్ సంసిద్ధత అంటే కేవలం చదువు మాత్రమే కాదు, భావోద్వేగ స్థిరత్వం కూడా అవసరం. ఆత్రేయలో ఈ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ప్రయాణంలో ఏకాగ్రతతో, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లేలా సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నామని' తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్ (శ్రీ చైతన్య) వ్యవస్థాపక సీఈఓ ఉజ్జ్వల్ సింగ్ మాట్లాడుతూ 'అభ్యాసం అనేది ఒక ప్రయాణం.

మా మంత్రవాక్యం 'బచ్చా సీఖా కి నహీ' ఆధారంగా ఆ ప్రయాణాన్ని స్పష్టంగా సాగించేందుకు అవసరమైన సాధనాలను విద్యార్థులకు అందిస్తున్నాం. టాప్ కాలేజీల్లో అడ్మిషన్లలో సాధించడమే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రతి అభ్యర్థిని శక్తివంతం చేయడమే మా మిషన్. ముఖ్యంగా విద్యార్థులు బలహీనంగా ఉన్న అంశాలను దృఢంగా చేయడంపై దృష్టి పెడుతున్నాం. మా ప్రత్యేక పీ2 సీబీజెడ్ దృక్కోణం (ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేయడం, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీపై కేంద్రీకృత బోధన) ద్వారా, విద్యార్థులు సాధారణంగా కష్టంగా భావించే ఫిజిక్స్లో ప్రతిభ కనబర్చడమే కాదు, ఇతర సబ్జెక్టుల్లోనూ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ అగ్రస్థాయిలో నిలవగలుగుతున్నారని' తెలిపారు.

## క్రమశిక్షణ విద్య ఉంటే విజయం సొంతం

- సెరినిటి స్కూల్ కరస్పాండెంట్ జంగిరెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్05,(నినాదం న్యూస్):** నాగారం సెరినిటి మోడల్ హైస్కూల్ లో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతులకు ఐఐటి ఫౌండేషన్ పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సెరినిటి స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి, ముఖ్యకార్యదర్శి నోముల వసంత రెడ్డి లు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ను బహుకరించారు. ఈ సందర్భంగా సెరినిటీ స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని అన్నారు. సెరినిటీ స్కూల్ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చి తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెరినిటీ స్కూల్ ఎఓ సుబ్బారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు నిలుస్తున్నారు

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్):** నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో సమవుజ్జీలుగా నిలుస్తున్నారన్నారని, మహిళలు ఆత్మస్థైర్యంతో జీవించడం శుభపరిణామమని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్స్ లో జరిగిన పి.ఆర్.కె చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేసి, అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళల కోసం సంస్కృతిక ప్రదర్శనలు, నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు. మహిళలు వంటింటికె పరిమితం కాకుండా అందివచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ఆర్థిక స్వాలంబన పొందాలని సూచించారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాలు తాకేలా ఘనంగా నిర్వహించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ పోరాటం నేటితరానికి స్ఫూర్తిదాయకం



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** అణగారిన వర్గాల హక్కుల సాధన కొరకు భారత మాజీ రాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్. వి యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్జీ కళాశాల వద్దగల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన కోసం స్వచ్ఛంద సంస్థను . స్థాపించి కృషిచేసిన మహ నీయుడని కొనియాడారు. వివిధ శాఖలలో మంత్రిగా పనిచేసిన ఆయన భారత దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడు బడుగు బలహీన దళిత వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో కూరెళ్ళ విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, ఇస్తారి భూతం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం




# రామో విగ్రహవాన్ ధర్మః

రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దశరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిథిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల

## సకల సందలకు నిలయం అయోధ్య



అయోధ్య,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ): రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొం టుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండే వి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారు తుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్థిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధార పడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపం టలతోనే కాక సహజవనరులు, ఖనిజపంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవు తుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగు వారి భాగస్వామ్యం

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6 న మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం. భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లిం చేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920 – 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... "గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం" అని అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు



పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యాగ్రహం సమయం లోనే 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి... "వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి" అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ

సమయంలోనే దేశ ద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు.


**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**



# సత్యమే రామాయణ విశిష్టత

## లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట

లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందు కొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వ రూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశలవులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు. దానితోపాటుగా ఆ సోదరుల చేతనే రాబోయే సంఘటనలతో సహా ఆ వృత్తాంతాన్నంతా పాడించాడు కూడా. కుశలవులు రామాయణాన్ని గానం చేసింది ఏ మారుమూల ప్రదేశంలోనో, రాముడి విషయాలు తెలియని ఏ ఒకరిద్దరి దగ్గరో కాదు సాక్షాత్తూ శ్రీరామచంద్రప్రభువు నిండు కొలువు తీరి





ఉన్నప్పుడే. దానంతటినీ రాముడు చక్కగా విన్నాడు. ఎవరైనా ఓ వ్యక్తి తనకు సంబంధించిన విషయాలను తన ఎదుట ఇతరులు వివరించి చెబుతున్నప్పుడు ఆ విషయాలు తనకు సంబంధించినవి కాకపోతే వాటిని ఖండిస్తాడు. కుశలవులు గానం చేసిన తన చరితం ఆసాంతం రాముడు విన్నాడు. వాటిలో ఏవైనా అసత్యాలు, కల్పనలు ఉంటే సత్యవాక్యపాలకుడైన రాముడు కచ్చితంగా ఆనాడు వాటిని ఖండించి ఉండేవాడు. రాముడే కాదు రాముడితోపాటు ఆ నిండుసభలో ఇంకా ఎందరెందరో ప్రముఖులు, రాముడి విషయాలన్నీ తెలిసినవారు కూడా ఉన్నారు. వారు కూడా కుశలవులు గానం చేసిన విషయాలలో దోషాలున్నాయని, అసత్యాలు ఉన్నాయని, కల్పనలు ఉన్నాయని అనలేదు. ఇదే రామాయణం సత్యమైనదని, అసలు సత్యమే రామాయణమని నమ్మేందుకు గీటురాయి. అలా సత్యవాక్య పాలకుడైన రామచంద్రుడి ఆమోదముద్ర ఆ మహాకావ్యానికి లభించింది. రామాయణంలో కథానాయకుడు, సత్యస్వరూపుడు అయిన రామచంద్రుడి లీలావిశేషాలు తెలుసుకొన్నవారికి తమ జీవితాలలో సత్యాన్నే అనుసరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. అందుకే రామాయణం నిత్యపారాయణ గ్రంథమైంది. రాముడు భగవంతుడి అవతారమే అయినా లోకానికంతటికీ ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడయ్యాడు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినం

నాలుగున్నర దశాబ్దాల క్రితం ఇదే రోజున అంటే ...1980 లోక్‌సభ ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేశాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఏర్పాటు చేసిన ఈ పార్టీకి ఎన్నికల చిహ్నంగా దీపం గుర్తు లభించింది. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ పార్టీకి 3 లోక్‌సభ స్థానాలు లభించాయి. అందులో ఒక స్థానం పార్టీ స్థాపకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ విజయం సాధించింది. 1967 తరువాత ఈ పార్టీ బలపడింది.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఆధారపడిన పార్టీ కావడంతో ఈ పార్టీ హిందూ జాతీయవాద లక్షణాలను కలిగిఉంది. ఈ పార్టీలో ప్రముఖ స్థానాలను కలిగిన నాయకులు కూడా ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలే. 1964లో ఏర్పడిన విశ్వ హిందూ పరిషత్తు ఈ పార్టీకి సన్నిహితంగా ఉంది. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో ఆయన సోషలిస్టు భావనలకు విసుగు చెందిన పలు భారతీయ జాతీయ కాంగ్రెస్ నేతలు ఈ పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పార్టీ ఉనికి నిలుపుకుంది. 1975లో దేశంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించడంతో విపక్షాలకు చెందిన పలు నేతలను ఎలాంటి కారణం లేకుండానే జైళ్ళకు తరలించారు. అదే కాలంలో భారతీయ జనసంఘ్ ప్రముఖ నేతలు కూడా జైలుజీవితం గడిపారు. 1977లో అత్యవసర పరిస్థితిని తొలిగించి ఎన్నికలు జరుపడంతో దేశంలో మారిన రాజకీయ సమీకరణాల వలన భారతీయ జనసంఘ్‌తో పాటు భారతీయ లోక్‌దళ్, కాంగ్రెస్ (ఓ), సోషలిస్ట్ పార్టీలు కలిసి ఉమ్మడిగా జనతా పార్టీని ఏర్పాటు చేసు కున్నాయి. 1951లో శ్యాంప్రసాద్ ముఖర్జీ చే స్థాపించబడిన జనసంఘ్ 1977లో జనతా పార్టీలో విలీనం చేయబడింది. ఎన్నికలలో ఈ పార్టీ విజయం సాధించడంతో భారతదేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వంగా జనతా ప్రభుత్వం పేరు సంపాదించింది. మురార్జీ దేశాయ్ నేతృత్వం వహించిన జనతా ప్రభుత్వంలో పూర్వపు జనసంఘ్ నేతలైన అటల్ బిహారీ వాజపేయికి విదేశాంగ మంత్రిత్వ శాఖ లభించగా, లాల్ కృష్ణ అద్వానీకి సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ లభించింది. జనతా ప్రభుత్వం విచ్ఛిన్నం కావడంతో 1980 లోక్‌సభ ఎన్నికల ముందు జనసంఘ నేతలు జనతా పార్టీ నుండి బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ భారత దేశంలో ప్రముఖ జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటి. రాజకీయ కురు పితామహుడు అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీకి తొలి అధ్యక్షుడిగా పనిచేశారు. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధిక సంఖ్యాక వర్గం యొక్క మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయ రక్షణ దీని భావ జాలాలు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి మద్దతు ఇస్తున్నాయి. 1989 తరువాత ఈ పార్టీ బలపడింది. అటల్ బిహారీ వాజపేయి 3 సార్లు ప్రధానమంత్రి పదవిని కూడా చేపట్టినారు. భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారతదేశ ప్రభుత్వము భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించింది. దాని సీనియర్ నాయకులైన అటల్ బిహారీ వాజపేయి ప్రధాని గాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధాన మంత్రి గానూ పనిచేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన పార్టీ అయిన భాజపా, భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగింది. సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని 281 స్థానాలు గెలుచుకున్న భాజపా (మిత్ర పక్షాలతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమికి 337 స్థానాలు) నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేబట్టింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది. 2024 జూన్ 4, 5 తేదీలలో ప్రకటించ బడిన ఎన్నికల ఫలితాలలో 543 స్థానాలలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమి 293 స్థానాలతో మెజారిటీ సాధించగా, ఇందులో బీజేపీ పార్టీ స్వంతంగా గెలుచుకున్న 240 సీట్లు ఉన్నాయి. అలా ప్రస్తుతం మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్ర ప్రభుత్వంగా కొనసాగుతున్నది.

# జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

- ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరు వలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా లోని ముప్పా ళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పా ళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య మంత్రి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రజా సమస్య లను అడిగి తెలుసు కున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరు గుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుం దని తెలిపారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుం దన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నా మని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతా మని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తి పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయ పడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తి పేదరికంలో ఉండకూడదని తెలిపారు.


## రోజాను అరెస్ట్ చేయాలంటే వారెంట్ ఉండాలి

- దమ్ము కాదని అంటూ రవినాయుడు సెటైర్లు

**విజయవాడ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** రోజాను అరెస్ట్ చేయాలంటే వారంట్ ఉండాలి కానీ..దమ్ము కాదని శాప్ ఛైర్మన్ రవినాయుడు మాజీ మంత్రి రోజాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రవినాయుడు మాట్లా డుతూ.. రోజాను అరెస్ట్ చేయడానికి దమ్ము అవసరం లేదు.. వారెంట్ ఉంటే చాలు అని తెలిపారు. రోజా అవినీతిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది.. రోజా జైలుకు వెళ్లడం గ్యారంటీ-.. నిరుపేదల క్రీడాకారులకు చెందిన 119కోట్లను రోజా దోచేశారు.. రోజా నోటి దూల వల్లే వైసిపికి 11సీట్లు వచ్చాయి.చంద్రబాబును ఏకవచనంతో మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు.. చెన్నైలో తిరిగే రోజాకు ఏపీలో జరిగే అభి వృద్ధి, సంక్షే మం గురించి ఏం తెలుస్తుందని అన్నారు. తిరుపతిలో వైసి పి నేతలు పగటివేషగాళ్ళలాగా తయారయ్యారు. విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్న విషయం భూమన అభినయరెడ్డికి తెలియకపోవడం విడ్డూరం. విద్యుత్ ఛార్జీలపై బహిరంగ చర్చకు అభినయరెడ్డి సిద్దమా..? భూమన అభినయ రెడ్డికి కనీస పరిజ్ఞానం కూడా లేదు.. టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో అసలు పాత్రధారి భూమన అభినయరెడ్డి అని విమర్శించారు.

## కుటుంబంతో కలిసి పోయిన సీఎం చంద్రబాబు

- వారింట్లో వారికే స్వయంగా టీ సరఫరా



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** ఓసామాన్యుడి ఇంటికవి వెళ్లి వారిని పరామర్శించిన సిఎం చంద్రబాబు... వారింట్లో వారికే చాయ్ అందిం చారు. తానే స్వయంగా ప్లేట్లో పెట్టుకుఇన కుటుంబ సభ్యులకు స్వయం గా అందించారు. ఈ సంఘటనతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. పేదలకు సేవ చేస్తూ.. వారికి అన్నివేళలా అందుబాటు-లో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీ వన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్య క్రమంలో భాగంగా బంగారు కుటు-ంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. స్వయంగా కాఫీలు అందించారు. బా గోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.


## హెపాటైటిస్ పరీక్షల నిర్ధారణ

- 205మందికి పాజిటివ్ రిజల్ట్స్

**కోనసీమ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో హెపాటైటిస్ బీ, సీ వైరస్ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ర్యాండమ్ గా 2, 197 మందికి పరీక్షలు చేయగా.. 205 మందికి పాజిటివ్ వచ్చింది. అయితే, ర్యాండమ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన వారికి అమలాపురంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఏలిసా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక నుంచి ర్యాండమ్ గా కాకుండా గ్రామంలో అందరికి టెస్ట్ లు చేయాలని అధికా రులు నిర్ణయం తీసుకున్నారు. కాగా, గ్రామంలో దాదాపు 15 వేల జనా భా ఉంది. ఇక, హెపా-టైటిస్ బీసీ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటే కాలేయంపై ప్రభావం చూపిస్తుందని వైద్యులు తెలిపారు. లైంగిక సంప ర్కం, బ్లడ్ ట్రాన్స్ ఫర్, సూదులు, సిరంజీల ద్వారా హైపాటటీ-స్ వైరస్ వ్యాప్తి చెందుతుందని వెల్లడించారు. ఈ కేసులు విస్తరించకుండా అధికా రులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత వారికి చికిత్స చేస్తున్నారు.

## మహిళల స్టాళ్లను పరిశీలించిన సీఎం చంద్రబాబు

- మహిళా పథకాలతో ఉన్నతంగా ఎదగాలని సూచన
- బాలికల వసతి గృహం సదర్శించి విద్యార్థులతో ముచ్చట్లు



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సంద ర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శిం చారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణా ల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్య క్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో-ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ -ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఇకపోతే ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశిరచిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## ప్రజల మనస్సులు గెలుచుకున్న జగ్జీవన్‌రామ్ : పురందేశ్వరీ



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయలేదు.. తల దూర్చలేదని తేల్చి చెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయడానికి మార్పులు చేశారన్నారు. 2013 సంవత్సరంలో ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ యాక్ట్‌ను సవరణ చేశారని అన్నారు. మైనార్టీ బోర్డును డైల్యూట్ చేసి.. కావాల్సిన వారు బోర్డులు పెట్టుకోవచ్చని మైనార్టీల్లో విభజన తెచ్చారన్నారు. 2013లో యూపీఏ ప్రభుత్వం ఆనాడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని విమర్శించారు.కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. 1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్థులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల బారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్పు.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు. ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్థవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు. చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉందని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వక్ఫ్ భూమిగా పరిగణిస్తే.. ఇక దానిని ఎవరూ ప్రశ్నించడానికి లేదు.. వక్ఫ్ ఆస్తిగా తీసుకోవడమేనని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదన్నర లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కింద ఉందని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు.

## పీఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

- టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు
- ఒకనొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు

**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మె ల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటా పోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్య టనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతే కాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

## 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

- కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు
- మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి




**విజయవాడ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనో పాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

## వైసీపీ నేతల అరాచకం.. కన్నీరు పెట్టిస్తున్న వృద్ధురాలి వీడియో

**తిరుపతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతల అరాచకాలు అంతా ఇంతా కాదు. ప్రతిపక్షాలనే కాదు సామాన్య ప్రజలకు కూడా ముప్పుతిప్పలకు గురిచేశారు. వారు చెప్పిందే శాసనం అన్న రీతిలో వ్యవహరించారు అప్పటి వైసీపీ నేతలు. ఎక్కడ ఏ స్థలం ఉన్నా ఆక్రమించుకోవడం బాధితులను ఇబ్బందులకు గురిచేయడం చూశాం. గత ప్రభుత్వంలో చాలా మంది భూములు కోల్పోయారు. అన్యాయంగా చాలా మంది నుంచి భూములను లాక్కున్న పరిస్థితి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం వచ్చింది. అయితే ప్రభుత్వ మారినా కూడా వైసీపీ నేతల అరాచకాలు మాత్రం ఆగడం లేదు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే తిరుపతి వృద్ధురాలి ఘటన. వైసీపీ నేతల వద్ద ఓ వృద్ధులు ఎదుర్కున్న సమస్యలు వింటే ఛీ అనకుండా ఉండలేదు. ఫ్యాన్ పార్టీ నేతల వల్ల తాను అనుభవించిన బాధలను చెప్పుకుంటున్న వృద్ధురాలి వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. వైసీపీ నేతల నుంచి తమను రక్షించాలంటూ బాధితురాలు వీడియో చెప్పడం కలకలం రేపుతోంది. ఇంతకీ వృద్ధురాలిని వైసీపీ నేతల ఏ విధంగా హింసించారు... అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.

## మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

- రాష్టాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం
- విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు
- ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి


**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్టాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పిం చారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడిం చారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్ర మాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వా లని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచిం చారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తి పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిప డ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్ర మాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచే స్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచ నలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలో చనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మ భూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లుసమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తి పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చు కున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికా ర్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలో వాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం.

## తిరువూరులో రసవత్తరంగా రాజకీయం

**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** తిరువూరులో రాజకీయం రసవత్తరంగా మారింది. తిరువురులో పోటాపోటీగా బాబు జగ్‌జీవన్ రామ్ జయంతి వేడుకలకు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. తిరువూరులో శనివారం బాబు జగ్‌జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆర్గానిక్ ప్రొడక్షన్ ఛైర్మన్ శావల దేవదత్ ఆధ్వర్యంలో వేడుకలకు ఇరువురు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరువూరులో సాయంత్రం ఎమ్మెల్యే కొలికపూడి కార్యాలయం వద్ద 5 గంటలకు బాబు జగ్‌జీవన్ రామ్ జయంతి వేడుకలు, పీ4 పై అవగాహన సదస్సుకు రావాలంటూ ఎమ్మెల్యే అనుచరులకు సమాచారం ఇచ్చారు. దీంతో సాయంత్రం జరిగే సదస్సులో ఎమ్మెల్యే ఏం మాట్లాడుతారని కూటమి శ్రేణులు చర్చించుకుంటున్నపరిస్థితి. మొన్న తిరువూరు టీడీపీ కార్యాలయంలో ఈ ఎమ్మెల్యే తమకు వద్దు అంటూ కొలికపూడికి వ్యతిరేకంగా టీడీపీ తిరువూరు నియోజకవర్గం నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. దీంతో తిరువూరులో ఈరోజు ఏం జరుగుతుందో అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాగా.. తిరువూరు ఎమ్మెల్యేగా కొలికపూడి శ్రీనివాస్ గెలిపొందారు. అప్పటి నుంచి ఆయన రెచ్చిపోతున్నారని, సొంత పార్టీ నేతలనే పట్టించుకోవడం లేదని, వారికి వ్యతిరేకంగా పనులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో కొలికపూడి వ్యవహారశైలితో ఇబ్బందులు పడుతున్న తిరువూరు టీడీపీ నేతలు ఆయనపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఇటీవల కొలికపూడికి వ్యతిరేకంగా ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై టీడీపీ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేతలకు ఎమ్మెల్యే గుర్తింపు, గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు. ఎమ్మెల్యేకు ఉన్న అధికారులు కట్టడి చేసి పార్టీ ఇన్‌చార్జ్‌గా మరొకరికి అవకాశం ఇవ్వాలని తీర్మానించారు తిరువూరు టీడీపీ నేతలు. ఈ వ్యవహారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరగా.. వారిని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సముదించారు. అధిష్టానం నిబంధనలు ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని శ్రీనివాస్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కొలికపూడిపై పార్టీ అధిష్టానం కూడా సీరియస్ అయిన విషయం తెలిసిందే. 48 గంటల్లో ఏఎంసీ మాజీ ఛైర్మన్ రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తాను పార్టీకి రాజీనామా చేస్తానంటూ అధిష్టానానికి కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో కొలికపూడి వ్యవహార శైలి, కొలికపూడిలో జరుగుతున్న పరిస్థితులపై నివేదిక ఇవ్వాల్సిందిగా నెట్టెం రఘురాం, ఎంపీ కేశినేని, మంతెన సత్యనారాయణను అధిష్టానం ఆదేశించింది. దీంతో తిరువూరులో పర్యటించిన ముగ్గురు కమిటి సభ్యులు తిరువూరులో జరుగుతున్న పరిణామాలు, పార్టీ నేతల అభిప్రాయాలు, కొలికపూడిపై వస్తున్న ఆరోపణలపై నివేదికను సిద్ధం చేసి అధిష్టానానికి అందజేసినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

- వక్ఫ్ బిల్లు అనేక సమస్యలకు పరిష్కారం అందిస్తుంది
- హెచ్‌సీయూ భూములపై కోర్టు ప్రభుత్వానికి దిమ్మ తిరిగే తీర్పు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యకర్తల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్05, (నినాదం న్యూస్):** రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమేనని చర్చ జరుగుతుంది. దానిని అందిపుచ్చుకోవడానికి మనం సిద్ధంగా ఉండాలి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం పనిచేసేటప్పుడు కూడా ఉండాలి.రాజీ పడే ప్రసక్తే లేదు.. డివిజన్ అధ్యక్షుడు ఆపైన నాయకులు 24 గంటలు అందుబాటులో ఉండాలి. అలా ఉండలేని వారు రాజీనామా చేయండని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఈటెల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుల కోసం విపరీతమైన పోటీ ఉంది. అంటే భవిష్యత్తులో పార్టీ మరింత బలంగా ఉంటుంది అనటానికి ఇది సంకేతం పార్టీ అధ్యక్షులు అందరు గొప్పగా పనిచేయాలని కోరారు. మచ్చ తేకుండా పనిచేయాలని కోరుతున్నా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.. బీజేపీ సిద్ధాంత ప్రాతిపదికన పనిచేసే పార్టీ అనేక మంది పార్టీ మేలు కోరే వారు, మద్దతు తెలిపే సంఘాలు ఉంటాయి.మన పార్టీకి కనిపించని మద్దతు కూడా చాలా ఎక్కువ ఉంటుంది. ఎవరు పోటీచేసినా వ్యక్తులతో సంబంధం లేకుండా మన గెలుపు కోసం వారు ప్రయత్నం చేస్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో 35 శాతం, మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో ఈ జిల్లాలో 52 శాతం ఓట్లు, ఎల్ బి నగర్ నియోజకవర్గంలో 65 శాతం ఓట్లు బీజేపీకి వేశారు. మన పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుండి మనదగ్గర ఏం పనులు చేపిస్తున్నారు, ఎన్ని డబ్బులు తీసుకొని వస్తున్నారు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళే కర్తవ్యం మీ అందరిమీద ఉంది. అలా చేస్తేనే మనం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవ గలం అని పేర్కొన్నారు. అతి వేగంగా నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్న నియోజకవర్గం మల్కాజిగిరి రాజకీయ పార్టీలకు అంతిమ గీటురాయి గెలుపు ఓటములే..

వక్ఫ్ బిల్లు అనేక సమస్యలకు పరిష్కారం అందిస్తుంది.అనేక మంది 30-40 ఏళ్లుగా భూ సమస్యలపై పడుతున్న బాధలకు పరిష్కారం ఇవ్వనుంది.ఈ పది నెలలుగా అనేక సమస్యలపై కొట్లాడుతున్నాం.హైడ్రా మీద మూడు నెలల పాటు కొట్లాడినం. పొద్దున లేచి చెరువుల దగ్గరికి పోయి వారికి భరోసాగా నిలిచినం గుడికికూడానోటీస్ అంటించిపోయిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే. మూసీ ప్రక్షాళన మీద కొట్లాడినది కూడా మనమే.

14 దేవాలయం మీద దాడి జరిగితే అందులో మన దగ్గర ఉన్న ముత్యాలమ్మ గుడి కూడా ఉంది. ఆ దాడికి వ్యతిరేకంగా కొట్లాడింది కూడా మనమే.హెచ్ సి యూ భూముల కోసం పార్టీ అంతా కదిలింది

తాత జాగీరు విర్రవీగిన ప్రభుత్వానికి దిమ్మ తిరిగే తీర్పు కోర్టు ఇచ్చిందని ఈటెలతెలిపారు.

## రేజర్ల గ్రామంలో కృతజ్ఞతా సభ



**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో సీనియర్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. రేజర్ల గ్రామ ప్రజలు భారీ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. ఎన్నికలకు ముందు రేజర్ల గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి భూ బాధితుల సమస్యలను పరిష్కరించి వారికి నష్టపరిహారం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇప్పించినందుకు, రేజర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినందుకు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సమస్యను తీర్చడానికి తమ సిద్ధంగా ఉన్నామని, మీ గ్రామ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి గ్రామంలో చిన్న, చిన్న రైతుల సింగరేణి భూ సమస్యలు తెలుసుకుని వారికి నష్టపరిహారం వచ్చేవరకు ఎంతో కృషి చేశారని అన్నారు. అదేవిధంగా రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొని మీ గ్రామంలో సమస్యలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



**వైరా ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** వైరా మున్సిపాలిటీ నందు బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చింత వేణు బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు సేవలను ఆయన కొనియాడారు .ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (నినాదం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలో ప్రధాన రహదారి నందు భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్బంగా సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు మహనీయుడికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన సేవలను పలువురు కొనియాడారు. అడసర్లపాడు మాదిగ యువజన కాంగ్రెస్ పార్టీ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జీవనరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కామల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటమర్తి సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్యా నాగులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి రావుల పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కట్ట అశోక్, వంట్ల చంటి, తక్కెళ్ళపాటి వెంకటేశ్వరరావు, దాడి సుధీర్, రాయల శివ, రావూరి వీరయ్య, పరిగడుపు వెంకటేశ్వరరావు, ఉబ్బల నాగేశ్వరరావు, లంక వెంకటేశ్వరరావు, కోటపర్తి వెంకటేశ్వరరావు, పుల్లారావు, పరిగడుపు వెంకటేశ్వరరావు, జుంజునూరి సుందర రావు, ముళ్లపాటి దినేష్, పరిగడుపు ప్రసాద్, విజయ్ బాబు, కోటమర్చి వెంకటేశ్వర్లు, రావూరి పెద్ద వీరయ్య, రావూరి చెన్న వీరయ్య, గోపాల్, సురేష్, చరణ్, శ్రీరామ్, మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంతో సహపంక్తి భోజనం



**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (నినాదం న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు సత్తుపల్లి మండలం సత్యంపేట గ్రామంలో రేషన్ షాపుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యంతో కోయజాతి కుటుంబాలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సత్యంపేట గ్రామస్తులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల రాజకీయ చరిత్రలో మా జాతి దగ్గరకు వచ్చి మా ఇళ్లల్లో కూర్చొని మేము వండిన వంటను మాతో కలిసి తినటం మా జీవితంలో మరచిపోలేమని తెలిపారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పార్టీ పాలనలో రేషన్ షాప్ లో ఇచ్చిన బియ్యం తినటం దేవుడు ఎరుగు, ఆ బియ్యాన్ని అటునుంచి అటే అమ్ముకునేవారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం చూస్తున్నామని తెలిపారు. సత్యంపేట గ్రామస్తులతో కలిసి భోజనం చేయడం మా రాజకీయ జీవితంలో మధురానుభూతి సంఘటన అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి గ్రామస్తులును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్ని ప్రజలకు అందుతాయి అని, త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మాణం చేసుకుందాం అని గ్రామ ప్రజలకు మాట యిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరుగా ప్రజలు వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్నందుకు మట్టా దంపతులకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోదండ రాముని సేవలో మంత్రి తుమ్మల, రాగమయి



**సత్తుపల్లి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయము ప్రతిష్టించబడి 60 సంవత్సరములు పూర్తి చేసుకొన్న సందర్భముగా గ్రామ ప్రజలు విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘవయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం నాడు హాజరయ్యారు. దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి అతిథులను సత్కరించారు. స్వామివారికి జగ్గయ్యపేట వాస్తవ్యులు శత ప్రతిష్ఠాపనాచార్య శ్రీశ్రీశ్రీ పరాంకుశం శ్రీ వాసుదేవాచార్యులు వారి ఆధ్వర్యములో సప్తాహ్నిక దీక్షతో శ్రీ వైఖానస ఆగమోక్త ప్రకారముగా షష్ట్యబ్ది రామతారక మహాద్భుత యాగ మహోత్సవములు జరుపుతున్నారు. దేవాలయంలో శ్రీ మహా కుంభా భిషేక సహిత షష్ట్యబ్ది పూర్తి వార్షిక సహిత కలిసంతరణ రామ తారక మహాద్భుత యాగ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెల ఒకటో తారీకు మంగళవారం నుండి సోమవారం వరకు షష్ట్యబ్ది పూర్తి మహోత్సవములు జరుపడతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంపై అవగాహన సదస్సు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఆర్థిక , వ్యక్తిగత సంక్షోభాలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో బాధపడుతున్న వారికి ప్రత్యేక చికిత్సలు, కౌన్సిలింగ్ పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ న్యూరోసైకియాట్రిస్ట్ డా.ఆకుల విశాల్ అన్నారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ నేషనల్ కమ్యూనిటీ సైకియాట్రీ స్పెషాలిటీ సెక్షన్ ఈసీకోఆర్డినేటర్ , ప్రముఖ న్యూరోసైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకుల ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని ఖలీల్‌వాడిలో గల డాక్టర్ విశాల్ ఆల్కహాల్ డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిణామాలు ఆర్థిక స్థిరత్వాన్ని పొందేందుకు మార్గదర్శకాలపై చర్చించారు. ఈ సందర్భంగా డా.విశాల్ ఆకుల మాట్లాడుతూ సోషల్ మీడియా బెట్టింగ్ యాప్‌ల ప్రభావం వల్ల వ్యక్తులు ఆర్థిక సంక్షోభం ,ఆత్మహత్యా ప్రవృత్తులకు లోనవుతున్నారని వివరించారు. ఈ వ్యసనాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర వ్యూహాలను ప్రస్తావించి, ప్రొఫెషనల్ కౌన్సిలింగ్ ,ప్రత్యేక చికిత్స పద్ధతుల ద్వారా ఆర్థిక, మానసిక స్థిరత్వాన్ని పొందవచ్చని సూచించారు. ఆల్కహాల్ ,డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్, మత్తు పదార్థాలు ,ప్రవర్తనా వ్యసనాలతో పోరాడుతున్న వ్యక్తులకు సమగ్ర చికిత్స , మద్దతును అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. బహుళ శాస్త్రాల సమన్వయంతో, ఈ సెంటర్ వ్యక్తులను పునరావాసం చేసి, ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించి, సమాజంలో తిరిగి సమన్వయం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సదస్సులో ప్రముఖ వక్తలు రిటైర్డ్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కృష్ణ రావు ఇంటర్నెట్‌ను సృజనాత్మకంగా ఉపయోగించడం, తప్పుదారి చూపే ఆన్‌లైన్ కంటెంట్‌ను నివారించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రేరణాత్మక వక్త చంద్రశేఖర్ కుటుంబ సంబంధాలు మజ్బూతుగా ఉండటం వ్యసన నివారణలో కీలకమని వివరించారు. ఆధ్యాత్మికత ప్రచారకుడు చిరంజీవి వ్యసనాలను జయించేందుకు ఆధ్యాత్మిక పద్ధతుల పాత్రను వివరించారు. రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ జీవన్ రావు సమాజ సేవ, సామాజిక బాధ్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

## ఘనంగా స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల హాజరయ్యారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల, పాఠశాల ఏజీఎం శివాజీ, ప్రిన్సిపాల్ రజనీ కుమారిలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇప్పటినుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఏజీఎం శివాజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నారాయణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డిలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ అజీమా, కల్పనా, ఏవో నవీన్, వీపీఎస్ శైలజ రాణి, స్రవంతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు ఉంది రాష్ట్ర పాలన

- రేషన్ షాపులో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బిజెపి నాయకులు



**దమ్మపేట, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందని బిజెపి మండలం యువ మోర్చా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానికి అన్నట్టు పేదలకు ఇస్తున్న ఆరు కిలోల సన్న బియ్యం లో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో ఇస్తూ మొత్తం తామే ఇస్తున్నట్లు తృప్పచారం చేస్తూ మోసం చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు గూడా ముత్యాలరావు, బజ్జూరి శ్రీనివాసరావు, పూచి ప్రసాదు, పసుపులేటి నాగరాజు, నాగుల చందు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వైరా ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి చిత్రపటానికి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేపట్టిన గొప్ప నాయకత్వం కలిగిన నాయకుడని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సేలం వెంకట నర్సిరెడ్డి, పాలేటి నరసింహారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, కన్నెగంటి నాగేశ్వరరావు, గుగులోతు రాము, వీరంశెట్టి సీతారాములు, బొర్రా గోవిందారావు, పమ్మి వెంకయ్య, నారాపోగు రవి,మెరుగు వెంకటి,వేముల కుమార్, కంభంపాటి సత్యనారాయణ, మరికంటి గోపి,షేక్ పందు,గుడిపూడి రామకృష్ణ,మాడపాటి కిషోర్, బండారు తిరుపతిరావు, ఉబ్బనపల్లి నాగరాజు, వాంకుడోత్ బీక్యా, గుగులోతు రాము, పాల్గొన్నారు.

## కసిరెడ్డి భాస్కర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్) :** తెలిసిన వారికి సాయం చేయడం మంచితనం! తెలియని వారికి సాయ పడడం మానవత్వం! మానవత్వంతో స్పందిస్తూ సేవలందించే వారు చిరకాలం చిరంజీవులుగా మిగిలిపోతారు. శత్రువుకైనా సాయం చేసే తత్వం ఆయనది. ఆయన ఎవరో కాదు ప్రజలు మెచ్చిన నాయకుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి. శుక్రవారం కసిరేడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని చందానగర్ వారి నివాసంలో జరిగిన వేడుకలో రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలు సహా శేరిలింగంపల్లి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రతిపక్ష, పాలకపక్ష నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చింతల్ బస్తీ, వినాయకనగర్ గుట్ట పైన వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మల్కాజిగిరి టీడీపీ నాయ కులు కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు జీడి నవీన్ గౌడ్, జై భీమ్ నాయకులు నర్సింగ రావు, నీలం సతీష్, ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు భాగ్యానందరావు, వంశీ, నవాబ్, బీసీ నాయకులు అప్పాల శ్రీనివాస్, జై భీమ్ నాయకులు బాలనర్సయ్య, సాయి రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్05,(నినాదం న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల 5 నెలల వేతనాలను చెల్లించాలని జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలతో పాటు జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, షామీర్పేట్ మూడు చింతలపల్లి, మండలాల పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమ్మెకు సంఘీభావంగా శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ జిల్లా యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జిల్లాలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్దమర్రి, మూడు చింతలపల్లి, జగన్ కూడా ఆలియాబాద్ తదితర గ్రామపంచాయతీలలో సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న కార్మికులను స్వయంగా కలిసి మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల ఆందోళన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతూ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లిస్తుందని ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో 2025 మార్చి జనవరి, ఫిబ్రవరి రెండు నెలలకు సంబంధించిన వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. అయినప్పటికీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మండలాల పరిధిలో పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించని పరిస్థితి ఏర్పడ్డది. ఇప్పటికే 2024 నవంబర్ డిసెంబర్ రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. మరియు 2025 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు మొత్తం ఐదు నెలల నుండి వేతనాలు అందని పరిస్థితి ఈ జిల్లాలో ఏర్పడ్డది. ఈ సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీఓలకు జిల్లా డిపిఓ కలెక్టర్ అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ డిప్యూటీ కమిషనర్లకు సమస్యను విన్నవించినప్ప టికీ కూడా పరిష్కారం దొరకని పరిస్థితి ఉన్నది. తప్పని పరిస్థితుల్లో దిక్కుతోచని పంచాయతీ కార్మికులు తమకు వేతనాలు చెల్లించాలని ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే ఎలా బతకాల్లో ప్రభుత్వం తెలియజేయాలని ఇప్పటికైనా వేతనాల ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యను పరిష్కరించాలని నేపథ్యంలో ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం వేతనాలను విడుదల చేయాలని ఎస్టీలలో నిలిచిపోయిన రెండు నెలల బకాయి వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. .అందుకే గ్రామ కమిటీల తీర్మానం తోటి ఆమోదించుకున్న పాత వేతనాలనే చెల్లించాలని చెల్లించేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి గారు శ్రీనివాస్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పరిధిలో అనేక సంవత్సరాల నుంచి పంచాయతీలలో పనిచేస్తూ ఈ పనులనే ఆధారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న పంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించాలని, గ్రామ కమిటీల తీర్మానాన్ని గౌరవించి పాత పద్ధతిలో కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం ఇచ్చిన 9600 రూపాయలకు పంచాయతీల ఆదాయాల నుండి పెంచిన వేతనాన్ని కలిపి యధావిధిగా పాత జీతాలను కొనసాగించాలని పాత పద్ధతిలో జీతాలు ఇచ్చేంతవరకు మూడు చింతలపల్లి శామీర్పేట్ మేడ్చల్ మండలాలలో కొనసాగుతున్న ఈ సమ్మెను పరిష్కారం అయ్యేంతవరకు కార్మికులకు అండగా నిలబడి కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05( నినాదం న్యూస్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను శనివారం నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ,రైల్వే శాఖ మంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జగ్ జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ విజయ్, జెర్రి పోతుల రమేష్ గౌడ్ ,పుట్ట వెంకన్న గౌడ్ ,శ్రీనివాస్, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళితతరత్నం బాబు జగ్జీవన్‌రామ్



**నూతనకల్ ఏప్రిల్ 4 నినాదం న్యూస్:** మాజీ ప్రధాని, దివంగత నేత బాబు జగ్జీవన్ ఆశయాలు అందరికీ ఆదర్శ్యనమైనవని దళిత సంఘాల నాయకులు కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలు అనుసరణీయమన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాలకు జగ్జీవన్ దిక్సూచి నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ ఇరుగు సోమయ్య, లక్ష్మీకాంత్, మధుసూదన్, గోవర్ధన్, గణేష్, చిరంజీవి, ఉపేందర్, నవీన్, లింగయ్య, మహేష్ ,కులసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నర్సంపేట, ఏప్రిల్ 5(నినాదం):** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.నర్సంపేట పట్టణం లోని ఓంకార్ భవన్ లో ఏఐకెఎఫ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు.దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారన్నారు.ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయన్నారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్,రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న, గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాంనాయక్ హాజరవుతారని తెలిపారు.

### జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో..

## కోదాడ విద్యార్థుల ప్రతిభ



**కోదాడ, ఏప్రిల్ 5( నినాదం న్యూస్):** న్యూఢిల్లీకి చెందిన యస్.ఓ.ఎఫ్ సంస్థ డిసెంబర్‌లో జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ఒలింపియాడ్ పరీక్షను దేశవ్యాప్తంగా నిర్వహించారు. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు 11 మంది బంగారు పతకాలను సాధించారు. ఈ పరీక్ష సమకాలీన రాజకీయ, శాస్త్ర సాంకేతిక , క్రీడా రంగాల్లోని అంశాలపై పాఠశాల విద్యార్థులకు ఉన్న అవగాహన మీద జరిగింది. 6వ తరగతి విద్యార్థులు దీక్షణ్, కార్తీక్ 7వ తరగతి నుంచి మోక్షిత్ , 8వ తరగతి విద్యార్థులు భార్గవ్ రెడ్డి , గోపి చందన , నితీష్ రాజ్, జశ్వంత్ మరియు అఫ్నాన్ 9వ తరగతి నుంచి హరి హర కుమార్ రెడ్డి, మణికుమార్ రెడ్డి లు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించారు. పాఠశాల డైరెక్టర్ సోమిరెడ్డి, అకడమిక్ ఇంచార్జ్ జేసి సామ్యూల్ విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**చింతపల్లి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్ మాదిగ, కాన్సీరాం వ్యవస్థాపక అధ్యక్షులు బావుండ్లపల్లి చెన్నయ్య మాదిగ, సీనియర్ నాయకులు మాసని పెద్దన్న మాదిగ, ఆరెకంటి జంగయ్య మాదిగ,సందే ఏసు మాదిగ, నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ మాదిగ, దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి ఆరెకంటి యాదగిరి మాదిగ, మండల ఉపాధ్యక్షులు నల్ల కాశన్న మాదిగ, పోలే చంద్రశేఖర్ మాదిగ,శెట్టిపల్లి రవీందర్ మాదిగ, ఎర్ర కిరణ్ మాదిగ, మురళి మాదిగ, జగన్ మాదిగ పాల్గొన్నారు.

## టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అగ్ని ప్రమాదం

- కాలిపోయిన కార్లు, ద్విచక్ర వాహనాలు



**కోదాడ,ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కోదాడ టౌన్ పోలీస్‌స్టేషన్లో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పక్కనే పెట్రోల్ బంకు ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని పట్టణ ప్రజల పేర్కొంటున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ పక్కన గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను తగలబెడుతున్న క్రమంలో నిప్పురవ్వలు ఎగిసిపడి స్టేషన్లో వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు అగ్నికి దగ్ధం అయ్యాయి. సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటం, మంటలు అదుపులోకి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఉగాది పంచాగం పుస్తకావిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీవీ ఆధ్వర్యంలోని భక్తి టీవీ సమక్షంలో రూపొందించిన ఉగాది పంచాంగం పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టివి ఆధ్వర్యంలో రాజకీయ విశ్లేషణలు, భౌగోళిక, సామాజిక సమస్యలే కాకుండా ధార్మిక కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడం, స్వయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీవీ రిపోర్టర్ ఎడ్ల సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిఎంహెచ్ ఓ మధుసూదన్, డీఎస్పీ సంపత్ రావు, ఎస్సీ డెవలప్మెంట్ జిల్లా అధికారి సునీత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య,సేవాలా ల్ సేన నాయకుడు సంతోష్, లక్ష్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుల ఆశయాలను అనుసరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాక ముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని వివరించారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తుల రవి, లక్ష్మణ్ నాయక్, దేవరాజ్, రామకృష్ణతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహనీయులను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలి

- మన్య సీమ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య



**మంగపేట, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల వారి కోసం పోరాడిన మహనీయులను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని మన్య సీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ ) వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య అన్నారు. భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, పరికి శ్రీను, ఈసంపెల్లి సురేందర్ మాదిగల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహల ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మన్య సీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ ) వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య హాజరయి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గొప్ప వీరయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు అందరు ఐక్యతతో ప్రతి విషయంలో కలసి మెలిసి ఉంటూ కార్యక్రమాలు జరుపుకోవాలని, మన కోసం పోరాడి ప్రాణాలను విడిచిన మహనీయులకు జయంతులు, వర్ధంతులు కలసి జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాలకు నాయకులు సిద్దంశెటి వైకుంఠ%శీ%, కుడుముల లక్ష్మనారాయణ, ఎల్పీ ముత్యాలు, నైనారపు కేశవులు, నర్రా శివ ప్రసాద్, పూనెం రాములు, టీవీ హిదయాతుల్లా, తాటి నాగరాజు, చాదా మల్లయ్య, సయ్యద్ హుసేన్, రావుల జానకి రావు, చల్లగురుగుల తిరుపతి, పూసల నర్సింహారావు, మంచాల నాగేంద్రబాబు, ఎంపెల్లి మల్లేష్ మాదిగ, కర్రీ శ్రీను, కర్రీ రామ్మోహన్, మురుకుట్ల నరేందర్, దాగం శ్యాం , ఎల్పీ.సారయ్య , గాజర్ల రాజు, యాసం హరిష్, గుడివాడ శ్రీహరి, నిమ్మగడ్డ ప్రవీణ్, కొండగొర్ల ఉపేందర్, ఎల్పీ. ఆదినారాయణ, ఉగ్గుమల్ల గణేష్, దాసరి బుజ్జి, బేత నరసింహారావు, నిడదవోలు శ్రీను, బొల్లికుంట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు భేష్



- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్

**మంగపేట, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** భారత స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని , సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని యూత్ కాంగ్రెస్ మంగపేట మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం మండల కేంద్రమైన మంగపేటలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుయ్ల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురుకుట్ల నరేందర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించారని, దేశానికి వివిధ రకాల సేవలు అందించారని అన్నారు. దళితులకు సమానత్వం సాధించడానికి, దళిత వర్గాల అంటరానితనం నిర్మూలన కొరకు బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు . బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధాని పదవితో పాటు వివిధ శాఖల మంత్రిగా పనిచేశారని, కేంద్ర వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం, భారత వ్యవసాయం యొక్క ఆధునికరణకు విశిష్ట కృషి చేశారని తెలిపారు . బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఎందరికో ఆదర్శమని, బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుర్సం రమేష్, గౌరవ అధ్యక్షులు భాను చందర్, ప్రదాన కార్యదర్శి ఆదినారాయణ, మూగల చంటి, ఎడ్ల నరేష్, బిల్లాటి నరేష్, కబ్బాక లక్ష్మణ్, గద్దల సాయి, మద్దెల ప్రవీణ్, మల్యాల నరేష్, ప్రశాంత్, కుమార్, బందు రాము, చిప్ప నరేష్, లాలెందర్, రమేష్, మహేష్, శేషు, నైనారపు రాజు, రాము, రాజు, చంద్రం, నరేష్, గద్దల మురళి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక రంగంలో విద్యార్థులు రాణించాలి

- సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** సాంకేతిక రంగంలో రాణించి ప్రపంచానికి ఉపయోగపడే అవిష్కరణలను కనుగొనాలని మాజీ సి.బి. ఐ సంయుక్త సంచాలకులు,జై భరత్ నేషనల్ పార్టీ స్థాపకులు జెడి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రం లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా వార్షికోత్సవ సంబరాలను శనివారం నిర్వహించారు. ఈ సంబరాలకి ముఖ్య అతిధులుగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ముందు చూపుతో, పరిసరాలను గమనిస్తూ క్రమశిక్షణ, నూతన సాంకేతిక ఆవిష్కరణలు, వివిధ రంగాలలో విషయ పరిజ్ఞానం తోటి సంసిద్ధం కావాలన్నారు. ఈపీఎం సిస్టమ్స్ అధినేత ఇమ్మనిల్ గోస్లా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దేనిని గుడ్డిగా అనుసరించవద్దు అన్నారు.డ్రగ్స్ లాంటి వాటికి దూరంగా ఉండి అబ్దుల్ కలాం , ఎల్లాప్రగడ సుబ్బారావు, వరప్రసాద్, సునీత విలియమ్స్ లాంటి వారి ద్వారా సాంకేతిక నైపుణ్యంను అవగాహన పరుచుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... తమ కళాశాల 2001లో ప్రారంభించి నాణ్యమైన విద్య మరియు చక్కటి బోధనా అనుభవం ఉన్న సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతంలో దాదాపు అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా ఉత్తమ ఇంజనీర్లు తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.కళాశాలలో చదువుతున్న ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించి సకల సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నా ఈశ్వరయ్య వార్షిక నివేదికలో విద్యార్థుల ప్లేస్మెంట్ మరియు ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల వివిధ పరిశోధన, ఆవిష్కరణలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు అలరించారు. ఈ సంబరాలలోకళాశాల సొసైటీ ట్రెసరేర్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు,బోధన సిబ్బందికి, ఇంజనీరింగ్, ఫార్మసీ, విద్యార్థిని-విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా యాత్రను చేపట్టినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఖాసీంపల్లి 12,13 వార్డులలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్ల%శీ%ఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తు, అణగారిన వర్గాల హక్కులను కాలరాసున్న బీజేపీ వైఖరి నశించాలన్నారు. భారత రాజ్యాంగంను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, 'జై బాపు, జై భీమ్,జై సంవిధాన్' కార్యక్రమం ఉద్యమం రూపంలో కొనసాగుతుందని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు నెల రోజుల పాటు జరిగే యాత్రలో పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలు విద్యావంతులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జోగుల సమ్మయ్య, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, మాజీ కౌన్సిలర్లు ముంజల రవీందర్ గౌడ్, కురిమిళ్ల రజిత శ్రీను, పానుగంటి హారిక శ్రీను, తాటి అశోక్ గౌడ్, శ్యామ్, స్వామి, బండారి రవీందర్, నాగపురి సమ్మయ్య ఖాసీంపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం



**మహాదేవపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. మూడు సూత్రాల మీదమండలంలోని ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి, అశోక్, రాజబాబు, మమత నాగరాజు, వామన్ రావు, కటకం అశోక్, శివరాజ్, శంకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** బారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దళిత సామాజిక వర్గాలకు ఆయన చేసిన సేవల గురించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

- ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.జగదీష్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివని ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డా. జగదీష్ అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌లాల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రాం స్వాతంత్ర్య సమర యోధులని, దేశానికి వివిధ రకాల సేవలు అందించారని తెలిపారు. సమానత్వం కొరకు దళిత వర్గాల అంటరాని తనం నిర్మూలన కొరకు ,విశిష్ట సేవలు అందించారని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లకుపతి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. దళితులకు సమానత్వం సాధించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు, రాజకీయ నాయకుడని, వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారని ,ఉప ప్రధాన మంత్రిగా కూడా పనిచేశారని ,కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం, భారత వ్యవసాయం ఆధునికరణకు గణనీయంగా కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ తిరుపతయ్య, ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- ఎండి ఖయ్యూం



**చౌటుప్పల్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** కోర్టు బార అసోసియేషన్ ఎన్నికలలో కార్యవర్గ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన న్యాయవాది ఎండి ఖయ్యూం పాషాని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండ అరుణ్ కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, కాలనీవాసులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అదేవిధంగా చౌటుప్పల్ లో మరిన్ని అదనపు కోర్టులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్, వెల్తురు జంగయ్య, చింతల ప్రభాకర్, కాసుల లక్ష్మయ్య, నలబెలి కిషన్,నోముల బుచ్చిరెడ్డి, గంట శంకర్ రెడ్డి, జగన్, గొపగాని వెంకటేశ్,ఎండి ఖాసీం, నాగరాజు,వినీల్, రాజు హర్షాద్ రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం చారిత్రాత్మక నిర్ణయం

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** సన్నబియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని, పేద ధనికులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకే రకమైన బియ్యం తినే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క నాయకత్వంలోని ప్రభుత్వం సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్ అన్నారు. శనివారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని చౌకదారుల దుకాణం వద్ద సన్న బియ్యం కార్యక్రమంను గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ వేముల సమ్మిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మూస్నిపెల్లి కుమార్ గౌడ్, చిక్కుల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, డీలర్ బండ భాస్కర్, తంగళ్ళపల్లి శ్రీనివాస్, గోల్కొండ సాంబయ్య, సంపంగి మొగిలి, కృష్ణమూర్తి,రవి, ఎల్లంకి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన జాతుల ఆరాధ్యుడు బాబు జగ్జీవన్ రామ్

- హెచ్‌బీ కాలనీలో ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతుడు, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్. బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం మాత్రమే కాకుండా ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో ఎనలేని కృషి చేసి చరిత్రలో నిలిచి పోయిన మహా నాయకుడని అన్నారు. ఆయన దేశ వ్యాప్తంగా నాయకులకు ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** దార్శనికుడు, దేశంలో సమ సమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ వేడుకలు



**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి భారత ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడని దార్శనికుడు అని సమాజంలో అనేక రుగ్మతలపై పోరాడిన ధీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నాగేష్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఆరోగ్యం ఆహ్లాదం ఆనందం అందిస్తున్న పార్కులు

### -వెంకటేశ్వర కాలనీ పార్కు ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్ 05,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్ మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయంకాల సమయంలో ఆహ్లాదంగా వినోదం కోసం కుటుంబ సభ్యులందరు కలిసి జిహెచ్ఎంసి పార్కులను ఎక్కువగా సందర్శిస్తూ మనోవుల్లాసాన్ని పొందుతారని, ఈ యొక్క పార్కుల అభివృద్ధి డివిజన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. కార్యక్రమం అనంతరం వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి, వీరభద్రరావు, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్05, (నినాదం న్యూస్):** రామంతాపూర్ డివిజన్ పరిది లోని శ్రీ నగర్ కాలని లో 33 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వర్ రావు , సీనియర్ నాయకులు బోసాని పవన్ జహాగీర్, కాలని అధ్యక్షుడు సంతోష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 6 ఆదివారం జరగనున్న శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను రాజుకు అందజేశారు.

# స్వాతంత్ర్య ఉద్యమకారుడు భరతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్



**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** పేరందిన స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన బాబుజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటులో 40, సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించిన వారు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆ మహానుభావునికి నివాళులర్పిస్తూ. బాబు జగ్జీవన్ రావ్ 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రం భోజపురి జిల్లా అర్ర పట్నం సమీపంలో ఉన్న చంద్వా గ్రామంలో శోభిరామ్ శ్రీమతి వసంతి దేవి పుణ్య దంపతులకు జన్మించారు. ఈయన బాల్యంలో ఎంతో చురుగ్గా ఉంటూ విద్యాభ్యాసంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యా సూర్యుడు. చిన్నతనంలోనే సమాజంలోని పాఠశాలలోనూ అంటరానితనాన్ని కుల వివక్షతను ఎదుర్కొని పోరాడిన ధైర్యవంతుడు బాబు జగ్జీవన్ రామ్ షెడ్యూల్ కులాల వంటి అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త రాజకీయ నాయకుడు ఈయన బీహార్లు అంటరాని వారిగా పరిగణించబడే కులంలో జన్మించారు. సైన్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత సామాజిక కార్యకలాపాలు ఆయనను నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకువచ్చాయి. ఆ తర్వాత ఆయన 1936 నుండి పార్లమెంటేరియన్ అయ్యాడు. 1935లో అంటరాని వారిగా పరిగణించబడే సమాజానికి సమానత్వం సాధించడానికి కట్టుబడి ఉన్న" ఆల్ ఇండియా డిప్రెసుడ్ క్లాసెస్ లీగ్ "స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యుడు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా పని చేశారు. అతిపిన్న వయసు కూడా అయిన మంత్రిగా కూడా ఆయన 1970 నుంచి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు. 1971 రెండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు. ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమనం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో అతడు అందించిన సహకారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తన పదవి కాలంలో 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖ నిర్వహించి తమని కోరినప్పుడు అంగీకారం కూడా తెలిపాడు. భారత అత్యవసర పరిస్థితి సమయంలో 1975-77 ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ 1977లో కాంగ్రెస్ ను విడిచిపెట్టి జనతా పార్టీ కూటమిలో చేరాడు. ఆ తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు. 72 నుంచి 79 వరకు భారత జాతీయ కాంగ్రెస్ ( జే) స్థాపించాడు. తర్వాత 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు. ప్రజలందరూ ముద్దుగా బాబుజి అని పిలుచుకునేవారు. విద్యార్థి దశ నుండే సమాజంలోని అసమాన తలను దాటుకుంటూ అంచె లంచలుగా ఎదిగిన ధీరుడు ఉన్నత చదువులు పూర్తి చేసిన వెంటనే భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు. మరోవైపు సామాజిక సమత్వం కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారుడు. అంటరానితనం పై ఎన్నో ఉద్యమాలు దీక్షలు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన కృషివలు ఈయన భారతదేశానికి రక్షణ శాఖ కమ్యూనికేషన్ శాఖ రవాణా శాఖ కార్మిక శాఖ రైల్వే శాఖ వ్యవసాయ శాఖ మొదలైన కేంద్ర మంత్రి పదవులను అలంకరించిన ఆ పదవులకు ఇవన్నీ తెచ్చిన ప్రతిభావంతుడు 1952 నుండి 1968 వరకు అంటే చనిపోయే వరకు 40 సంవత్సరాలు సుదీర్ఘకాలం పాటు భారత దేశ పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన రాజకీయ దురంధరుడు భారతదేశానికి రెండేళ్ల కాలం పాటు ఉప ప్రధానిగా పనిచేసిన దళిత జాతి ముద్దుబిడ్డ మన బాబు జగ్జీవన్ రామ్ ఎంతో ఘనుడు. ఈయన 1986 జులై ఆరవ తేదీన అమరుడై భారత దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన చిరస్మరణీయుడు.

## ఘనంగా స్వతంత్ర సమర యోధుడు జగ్జీవన్ రామ్‌కి నివాళి





**హైదరాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోనీ తార్నాక డివిజన్ శాంతి నగర మరియు ఇసుక బావి లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు ,టీ టీ యు సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ గారు. అతిచిన్న వయసులోనే తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో కీలక శాఖల బాధ్యతలను నిర్వహించారు. తరువాత కాలంలో భారత ఉపప్రధానిగా దేశానికి అద్వితీయమైన సేవలను అందించారు.దళితులకు రాజ్యాంగం ద్వారా డాక్టర్ శ్రీ. బాబా సాహెబ్ అంబేద్కర్ హక్కులను ప్రసాదిస్తే, వాటిని చట్టరూ పంలో అభ్యున్నతిక అమలు చేసేందుకు శ్రీ. జగ్జీవన్ రామ్ గారు చేసిన హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే జయంతి వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్రామ్ గారు చేసిన కృషి చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ జీవిత సందేశాలు తరతరాలకు స్ఫూర్తి

- రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** బాబు జగజ్జీవన్ రామ్ జీవిత సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా మసీద్ బండ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి బాబు జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు. భారతదేశ రాజకీయాలలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందిన నాయకుడని అన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ప్రభుత్వాలలో వ్యవసాయ, రక్షణ మంత్రిగా పనిచేసి దేశ క్షేమం కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొస్తున్నారని గుర్తు చేసారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతూ అంటరానితనాన్ని రూపుమాపుతూ, వ్యవసాయ రంగంలో హరిత విప్లవం కోసం కీలక పాత్ర పోషించిన నాయకుడని అన్నారు. ఆయన చేసిన సేవలు, పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలియజేసారు. జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కేశవులు, నాగుల్ గౌడ్, మణి భూషణ్, నర్సింగ్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, నరసింహ చారి, కుమార్ యాదవ్, మనోహర్ గౌడ్, మహేష్ యాదవ్, ఆంజనేయులు సాగర్, నర్సింగ్ రావు, ఎత్తరి రమేష్, మాణిక్ రావు, శ్రీనివాస్ యాదవ్, కిషోర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, అరవింద్, గణేష్ ముదిరాజ్, విజేందర్, పృధ్వి గౌడ్, రాయల్ ఆంజనేయులు యాదవ్, పట్టాభిరామ్, ప్రభాకర్, శివారెడ్డి, ఎస్ కె చాంద్, సురేష్, మల్లారెడ్డి, రాజు, సురేష్, చందు, రాము, మహిళా నాయకులు రెడ్డమ్మ, కోమలి, మీనా, జ్యోతి, స్వప్న, కల్పనా, రాణి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజ స్థాపనలో బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయం

- మహనీయుల స్ఫూర్తితో మహోద్యమమై యువత ముందుకు సాగాలి
- మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్



**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుల రహిత సమాజ స్థాపనకు దళితుల అభివృద్ధికి భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఆదర్శనీయమని యువత మహనీయుల స్ఫూర్తితో మహా ఉద్యమమై ముందుకు సాగాలని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్118వ జయంతిని పురస్కరించుకొని మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప దార్శనికగత నేత అని సమాజంలో అనేక రుగ్మత లపై యువతరం పోరాటం చేయాలని అన్నారు. జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పాలన జరగాలని కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మేయర్లు మేకల కావ్య, శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వినయ్ కుమార్, బి ఆర్ఎస్ జవహర్ నగర్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, నాయకులు భాస్కర్ పటేల్, మాట్ల శ్రీనివాస్, తూటి శ్రీనివాస్, యాదగిరి యాదవ్, మిట్టు యాదవ్, సదానంద్, రాజు యాదవ్, మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరూ సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అరకురైన పేదలందరూ ముఖ్య మంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం మంజూరు పత్రాలను అందజేశారు. బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరైన బాచుపల్లి వాసు లు కసి బాల రాజు కు - రూ 60వేలు, నిజాంపేట్ ము న్సిపల్ కార్పొరేషన్ వాసులు శనిగల కొమ రమ్మా యాదవ్, రూ60వేలు, రమేశ్వరపు వెంకట సూర్య కుమారికి రూ60 వేలు, టేకుముడి శాంతి ప్రియకు - రూ60వేలు, గాజుల రా మారం డివిజన్ వాసులు సంభోజు మురళి చారి కి రూ -60వేలు, రాముని విజయకు రూ. 40వేలు, నర్సింహా రెడ్డి కి రూ47,500/-, జగద్గిరి గుట్ట డివిజన్ వాసులు దుక్కిపాటి కరుణాకర్ రావు కు రూ . 60వేలు, రంగారెడ్డి నగర్ డివిజన్ వాసు లు నమ మంజులకు రూ23,500/-, తదితరులకు పంపిణీ చేశారు.

## ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తి రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై బాబు జగ్జీవన్ రావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1908లో బీహార్ రాష్ట్రంలో షాబాద్ జిల్లాలో దళిత చర్మకారుల కుటుంబంలో జన్మించారని తెలిపారు చిన్నప్పటి నుంచి కుల వివక్ష త అంటరానితనం వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడిపారు చర్మకారుల కుటుంబాలపై జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై1935లొ పెద్ద ఎత్తున పోరాటం చేసిన మహోన్నత నేత బాబు జగజీవన్ రాం అని కొనియాడారు రాజనీతి శాస్త్రంలో పీహెచ్ డి చేసిన బాబు జగజీవన్ రామ్ స్టూడెంట్ గా ఉన్నప్పుడే విద్యార్థుల సమస్యలపై పోరాటం నడిపారని వారు తెలిపారు. ఒకవైపు పోరాటాలు చేస్తూనే స్వసంత్రం పోరాటంలో కూడా గాంధీ నాయకత్వన పాల్గొని పెద్ద ఎత్తున పోరాడిన వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అన్నారు స్వతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ ప్రధానమంత్రి ఉప ప్రధానిగా బాబు జగజీవన్ రామ్ కావడం అనేది గొప్ప విశేషమని అన్నారు ఇలాంటి మహోన్నత వ్యక్తి ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్న అప్పటి అగ్రవర్ణ రాజకీయ వేత్తలు కుట్రలు పని కాకుండా చేశారని వారు తెలిపారు భారత రాజ్యాంగ లోని చట్టాలను అమలుపరచడం అంటే రచించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే పార్లమెంటులో ఫైటర్గా వ్యవహరించి అమలుకు పునాదులు వేసింది బాబు జగజీవన్ రాం అని వారి సేవలను ప్రతి ఒక్కరూ ప్రస్తుతరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంల బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ ఎఫ్ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల వినోద తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రాం సంఘసంస్కర్త రాజకీయవేత్త

### -ఘనంగా నివాళులర్పించన డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):-** దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దేశమొల్ల ఆంజనేయులు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దేశమల్ల ఆంజనేయులు పెద్దోళ్ల ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలందించారనిఅన్నారు. బడుగు బలగిన వర్గాల అభివృద్ధి కోసం, వారి హక్కుల కోసం కృషి చేసిన మహానేత అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లన చందు,దండు సత్యం, బ్యాగరి నర్సింలు, అబ్దుల్ గని,చాకలి కృష్ణ,సుదర్శన్ యాదవ్, మాధవ్ గౌడ్, ప్రవీణ్, మల్లేష్, బాయ్కడి యాదయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.



# నవభారత నిర్మాణంలో జగ్జీవన్ రామ్‌ది కీలకపాత్ర

- నేటి యువతకు స్ఫూర్తి బాబు జగ్జీవన్ రామ్
- సంఘసంస్కర్తను ఆదర్శంగా తీసుకోవాలి




**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** స్వాతంత్ర్య పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ చౌరస్తాలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు, అధికా రులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ ఏర్పా టు చేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, చిన్న వయసులో కేంద్ర మంత్రివర్గంలో అనేక పదవులు చేపట్టిన బాబు జగ్జీవన్ రామ్ భారత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. చదువు ద్వారానే జగ్జీవన్ రామ్ అంతటి కీర్తి సంపాదించారని, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. ముఖ్యంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఇందులో భాగంగానే రిజర్వేషన్లను పెంచాలనే డిమాండ్ కేంద్రం వద్ద బలంగా వినిపిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, చిన్న వయసు నుండి చదువుపై శ్రద్ధ పెట్టిన బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో కీలక పదవులు చేపట్టారని గుర్తు చేశారు. 50 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు పార్లమెంటేరియన్ గా ప్రజాసేవ చేశారని అన్నారు. వ్యవసాయ, నీటిపారుదల, రక్షణ, రైల్వే శాఖ మంత్రిగా వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. మహిళలు చదువుకోని రోజుల్లో తన కుమార్తె మీరా కుమారిని చదివించారని అన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మీరా కుమార్ లోక్ సభ మహిళ మొదటి స్పీకర్ గా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు. పేద విద్యార్థుల సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడూ శ్రద్ధ చూపుతూనే ఉందని అన్నారు. చదువుతోనే సమాజంలో సమానత్వం వస్తుందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, భారత అభివృద్ధికి బాబు జగ్జీవన్‌రామ్ పోరాటం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారి హక్కులను ఆయన కాపాడారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికారని అంతకు ముందు ఈనెల 14న నిర్వహించ నున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ర్యాలీకి సంబంధించిన పోస్టర్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. పాల్సన్ రాజ్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట గేత్సమనే సంఘ%శీ% ఆధ్వర్యంలో సాయి మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల లో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, సాయి మానసిక వికలాంగుల పాఠశాల వ్యవస్థాపకులు బుచ్చి రాములు మాట్లాడుతూ కరుణాపురం పాస్టర్ సంఘాల పాల్సన్ రాజ్ జన్మదిన వేడుకలు మా పాఠశాలలో జరుపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు, అంత గొప్ప దైవజనుడు పుట్టినరోజులు జరుపుకోవాలని గర్వంగా ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గెస్సమానె సంఘస్తులు మహిళలు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్ మిడిదొడ్డి కపిల్ మాధవ పిజెడ్సి లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ పుట్టినరోజు సందర్భంగా, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ మిడిదొడ్డి కపిల్ మాధవ,లయన్ చింతల కిషన్ పటేల్,లయన్ బట్టు రాజేందర్ కార్యదర్శి,లయన్ కాల్వ శ్రీనివాస్ యాదవ్ లయన్ కముటం మహేష్, లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్, లయన్ రావికంటి కృష్ణ కిషోర్,లయన్ అరికొంతం రవీందర్ రెడ్డి లయన్ బద్దం మల్లారెడ్డి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

### కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన సిఐటియు నాయకులు



**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య అనే కార్మికుడు తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల నాయకులు. తనుగుల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య నివాసానికి మండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు వెళ్లి పరామర్శించి జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏండిగా రవీందర్రావు, లద్దనూరు కుమార్ లు కమిటీ సభ్యులు కోశాధికారి, మేక మల్ల రాము, సమ్మయ్య చేతికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పేరుగు అశోక్, ఆసాల సారయ్య, కమిటీ సభ్యులు, రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం




**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బిజెపి సీనియర్ నాయకులు, న్యాయవాది నూతల శ్రీనివాస్ హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా జమ్మికుంట పట్టణ బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి పరిషత్ నుండి బిజెపి కరీంనగర్ జిల్లా బాధ్యతలు నిర్వహించి హుజురాబాద్ కోర్టులో అడ్వకేట్‌గా పనిచేస్తూ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నూతల శ్రీనివాస్‌ని బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బచ్చు శివకుమార్, రాజేష్ ఠాగూర్, యమసాని సమ్మయ్య, పొన్నగంటి రవికుమార్ ( పీజేఆర్,)నాగపురి విజయ్, అప్పల రవీందర్, ఆకుల పోచయ్య, చందా మహేందర్, సూరం రమేష్, బొజ్జ శరత్ కుమార్ తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు.

## నా భర్త ఆచూకీ కనిపెట్టండి.. పోలీసులకు ఫిర్యాదు

### మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణము పాత మార్కెట్ ఏరియా కు చెందిన భూపతి సంపత్(55) ఎల్ఐసి ఏజెంట్ గా పనిచేస్తున్నాడు. గత పది సంవత్సరాలుగా ఆర్థిక లావాదేవీలలో ఇబ్బందులకు గురి అవుతున్నాడు. గత సంవత్సరం నుండి ఆర్థిక ఇబ్బందులు బాగా అవడంతో ఇంట్లో చెప్పుకుంటూ బాధపడే వాడు. అదే విషయం మనసులో పెట్టుకొని ఈనెల 5 శనివారం ఉదయం 10:30 గంటలకు హుజురాబాద్ లో ఎవరినో కలిసేది ఉంది అని ఇంట్లో చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు. ఎంతసేపు చూసినా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. అతని భార్య భూపతి హేమ పిఎస్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా మాన్ మిస్సింగ్ కేస్ నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.



## చిగురుమామిడి మండల ఇంచార్జ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి

**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి , ఒగులపూర్, గునుకులపల్లెలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో చిగురుమామిడి మండల ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి , పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఇందుర్తి, ఒగులపూర్, గురుకుల పల్లె గ్రామం లో పాదయాత్ర లో ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,కుల రహిత సమాజం కోసం పాటు పడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ .భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారని,ఇండో పాక్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని



ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజ్యాగం అనేది. భారత పౌరులందరి హక్కు, అందరిని ఒకతాటి పై నడిపించడానికి రూపొందించినది. స్వాతంత్రం కోసం ఆ మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ముక్క భాస్కర్ నాగుల సతీష్ మార్కారాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుదుబుద్దిన్, బోడిగే పరశురాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పరుశురాములు ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్ ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఠాగూర్ నరేందర్ సింగ్, జగన్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు వంగర మల్లేశం శ్రీ మూర్తి రమేష్ , పుల్లూరి రాజు, డాక్టర్ రాజశేఖర్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి పూదరి వేణుగోపాల్ గౌడ్, ఖాతా తిరుపతి, ఠాగూర్ దిలీప్ సింగ్, బోయిని ప్రశాంత్, హరీష్ , యూత్ నాయకులు రాము, రాజు, లక్ష్మణ్, అందే ప్రశాంత్, సతీష్ శ్రీనివాస్ ,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్

**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** ఇటీవల కేంద్రం లోక్ సభ, రాజ్య సభ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ బిల్లు వల్ల ముస్లిం జాతికి అన్యాయం జరుగుతుందని సవరణ పేరుతో ముస్లింల వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని పేర్కొంటూ నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ పలువురు మైనారిటీ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ, ఈ దేశంలో రైల్వే, రక్షణ శాఖ వక్ఫ్‌కు 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. 1995 చట్టం ప్రకారం దేవుని అల్లా పేరుమీద ఈ భూములు అల్లాకు ఇవ్వడం జరిగింది. ఈ భూములను ప్రైవేటుపరం చేయడానికి ముస్లింలకు అన్యాయం చేసి, మరొక వర్గం వారిని సంతృప్తి పరచడానికి బిజెపికి మద్దతు ఇచ్చారు.

వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పేరుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈనెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్ నిర్వహించ నున్నాము ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గరి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరు కానున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా అంచలంచెలుగా నిరంతర ప్రక్రియగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో





కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నిహాల్ అహ్మద్, లయీక్ ఖాద్రి, అబ్దుల్ రెహమాన్ కలిముద్దీన్ మహమ్మద్ అమీర్ మహమ్మద్ చాంద్ మహమ్మద్ పాషా హనీఫ్ షబానా బేగం బషీర్ అజ్మత్ సిరాజ్ అక్బర్ ఖురేషి జాఫర్ ఇర్ఫాన్ ఎంఎం రెహమాన్ ఫిరోజ్ అబ్దుల్ భారీ మున్ను ఆరిఫ్ షాకీర్ సలీం జమీల్ సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు

- శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు
- బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** మూడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పాలకవర్గ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇల్లందకుంట దేవస్థానం ఆలయ చైర్మన్ గా మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు 14 మంది డైరెక్టర్ల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. డైరెక్టర్లుగా నారాయణరెడ్డి ,చిరంజీవి, కిషన్ రెడ్డి , రవి కిరణ్, పరమేశ్వర్, లావణ్య గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి ,నాగరాజు మల్లేశం, మధుకర్ రెడ్డి తిరుపతిరెడ్డి ,రాజేందర్‌లను పాలకమండలి సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాలకమండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సుధాకర్ పాలకమండలి సభ్యులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్గా ఎన్నికైన రామారావును కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ్యాపారస్తులు జర్నలిస్టులు ఆయన సన్నిహితులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ చైర్మన్ రామారావు మాట్లాడుతూ ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం రెండవ అపర భద్రాద్రిగా పేరుగాంచిందని, పార్టీలకు అతీతంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా





నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లతో పాటు వేసవి తాపాన్ని తట్టుకునేందుకు కూలర్లను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సీతారాముల కల్యాణాన్ని తిలకించి ఆ రాములోరి కృపకు పాత్రులు కావాలని కోరారు. అంతేకాకుండా అధికారులు సూచించిన స్థానంలో బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు

### ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా మంచిర్యాల చౌరస్తాలోని విగ్రహానికి టీఎన్జీవోలు టీజీవోలు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని దేశం కోసం పోరాడిన మహనీయుడు దళిత బంధు సంఘ సంస్కర్త పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు అని బడుగు బలహీన వర్గాల కోసం వారు చేసిన సేవలు చిర స్మరణీయమని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల



జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు టీజీవో ల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్ కార్యదర్శి డా. అరవింద్ రెడ్డి టీఎన్జీవోల సంఘం జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మీందర్ సింగ్, టీఎన్జీవోల సంఘం పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, న కీర్తి కరుణాకర్, నారాయణ పాల్గొన్నారు.

## ఆలిండియా హాకీ పోలీస్ మీట్‌కు ఎంపికైన వినీత్

**జమ్మికుంట,ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** ఈ నెల 7 నుంచి 14 వరకు ఒడిశా భువనేశ్వర్‌లో జరిగబోయే 73వ ఆలిండియా హాకీ పోలీస్ మీట్‌కు హుజూరాబాద్‌కు చెందిన మోటపోతుల వినీత్ ఎంపికయ్యారు. వినీత్ హైదరాబాద్‌లోని అంబర్ పేట లో సిటీ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వినీత్ ఎంపిక పట్ల హుజూరాబాద్ హాకీ క్లబ్ శాశ్వత అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, జిల్లా హాకీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ శంకర్ ,సెక్రటరీ ఉమామహేశ్వర్ , సభ్యులు సజ్జు, యూసుఫ్, రమేష్, తిరుపతి, శ్యాంసుందర్, రవికుమార్, రాజేష్, ప్రదీప్, సాయి క్రిష్ణ , విక్రమ్, సాంబ, వినయ్, సన్ని, విపుల్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

### పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపిఎస్




**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించ కూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

## కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి శ్రీ మహాశక్తి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ఆవరణ ప్రాంగణాన్ని విశేష అలంకరణలతో కనువిందు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. ముగ్గురు అమ్మవార్లతో మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీతో పాటు పుర ప్రముఖులు పాల్గొననున్నారు. కేబి శర్మ గారి శిష్య బృందంచే సంగీత విభావరి కూడా నిర్వహించనున్నారు. సమస్త భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నేత పతకాల అనిల్

### మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ



**జమ్మికుంట, మార్చి 5 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జీడి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న 15వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ జీడి లక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైస రమేష్ పాతకాల అనిల్ బాణాల సుధాకర్ కిషన్ కమలాకర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన వ్యక్తి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వండి

### హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్

**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం వద్ద శుక్రవారం 4 వ తేదీన జరిగిన లారీ యాక్సిడెంట్ లో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మరణించిన వ్యక్తికి సంబంధించిన ఎలాంటి ఆధా రాలు లభించలేదని అన్నారు. పోలీసు లకు ఉన్న కొంత సమాచారం ప్రకారం అతని పేరు రాకేష్ అయి ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి హుజురాబాద్ ప్రాంతానికి ఎందుకు వచ్చాడు, ఏ ప్రాంతం నుంచి వచ్చాడో తెలియడం లేదని అన్నారు. వ్యక్తి ఆరెంజ్ కలర్ షర్టు, వైట్ ప్యాంటు ధరించాడని అన్నారు. యువకుని వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ తిరుమల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు సమాచారం మరింత త్వరగా వెళ్లేందుకు ప్రతి ఒక్కరు తమ వద్ద ఉన్న సోషల్ మీడియా గ్రూపులలో వైరల్ చేయాలని అన్నారు. ఎవరికైనా యువకుడి వివరాలు తెలిస్తే 8712670773, 7569919123 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.



## జామ పండ్లు మాత్రమే కాదు..

### జ్యూస్‌తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయనేది అందరికీ తెలిసిందే. జామ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. జామ అనేక అవసరమైన పోషకాలతో కూడిన పండు. దీన్ని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా ఆరోగ్య సమస్యలు నయమవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మిగతా పండ్లతో పోలిస్తే మార్కెట్లో చవకగా లభించే ఈ పండ్లను ఆహారంగా తీసుకోవడం వల్ల బరువు తగ్గడంతోపాటు, జీర్ణక్రియ సాఫీగా జరగుతుంది. జామలో కాల్షియం, ఐరన్ ఎక్కువ పరిమాణంలో లభిస్తాయి. జామ పండ్లు, జామ జ్యూస్ రూపంలో కూడా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.. జామతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జామకాయలో మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని విటమిన్లు ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది. జామ పండులో విటమిన్ ఉంటాయి. జామ మెదడుకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. జామ పండు నరాలకు విశ్రాంతినిస్తుంది. జామలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి ఒక సహజ యాంటి హిస్టామైన్. ఇది ఇన్ఫ్లమేటరీ ప్రక్రియలో విడుదలయ్యే హిస్టామిన్స్ అనే అణువుల మొత్తాన్ని తగ్గించడం ద్వారా శ్వాసకోశ అలెర్జీలను నియంత్రిస్తుంది. జామ పండులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాలు, కండరాలను విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడే ముఖ్యమైన పోషకం. ఒత్తిడితో పోరాడే వారికి కూడా జామ పండు మంచిది. జామకాయలో రాగి ఉంటుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. థైరాయిడ్ గ్రంథి మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. రాగి హార్మోన్ల ఉత్పత్తి, శోషణకు అవసరమైన ముఖ్యమైన ఖనిజం. జామ పండులో ఫోలిక్ యాసిడ్ లేదా విటమిన్ బి9 పుష్కలంగా ఉంటుంది. శిశువు నాడీ వ్యవస్థ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన పోషకం. అందువల్ల గర్భిణీ స్త్రీలు తమ పిల్లలను నరాల సంబంధిత రుగ్మతల నుండి రక్షించడానికి జామ పండ్లను తరచుగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. జామలోని లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు నేరుగా కణాలకు నష్టం జరగకుండా నిరోధిస్తాయి. క్యాన్సర్ ముప్పు చాలా వరకు తగ్గుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామ పండు ఉత్తమమైనది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. జామలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తొలగించి చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. రోజూ జామ పండు తినడం వల్ల చర్మం వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుంది. ఆహారంలో ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం వస్తుంది. ఫైబర్ పెద్దప్రేగును శుభ్రపరుస్తుంది. పేగు కదలికలను సులభతరం చేస్తుంది. జామ పండులో పీచు ఎక్కువగా ఉంటుంది.

**ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నినాదం బాధ్యత వహించదు.**

## వేసవిలో డిటాక్స్ వాటర్ తాగండి...!

### ఆరోగ్యంతో పాటు అందానికి మ్యాజిక్ చేస్తుంది..!



డిటాక్స్ వాటర్ అనేది సాధారణ నీటిని మరింత శక్తివంతంగా తయారు చేయటం. ఈ డిటాక్స్ వాటర్ శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. వేసవిలో ప్రతిరోజూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల మెరిసే చర్మాన్ని పొందడంలో సహాయపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగలిగే డిటాక్స్ వాటర్ రోజంతా తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య, చర్మ ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. వేసవిలో తరచూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ సులువుగా బయటకు వస్తాయి. దీని వల్ల జీర్ణశక్తి బలపడుతుంది. కాలేయం పనితీరుకు మేలు చేస్తుంది. డిటాక్స్ వాటర్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గేందుకు దొహదం చేస్తుంది. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. చర్మం మునుపటి కంటే మెరుగ్గా కనిపిస్తుంది. డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో నీటి కొరత వంటి సమస్యను దూరం చేస్తుంది. ఇది శరీరాన్ని ఎక్కువ సమయం హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది.

డిటాక్స్ వాటర్ తీసుకోవడం వల్ల పొట్ట ఎప్పుడూ శుభ్రంగా ఉంటుంది. ముఖం మీద మచ్చలు ఉంటే డిటాక్స్ వాటర్ వాటిని తొలగించేలా చేస్తుంది. శరీరంలో తాజాదనం వస్తుంది. శరీరం లోపలి నుండి శుభ్రంగా మారుతుంది. ఇందుకోసం బెర్రీలు, దోసకాయలు, నిమ్మకాయలు వంటి పండ్ల ముక్కలను నీటిలో గంటల తరబడి నానబెట్టడం ద్వారా యాంటీఆక్సిడెంట్ కంటెంట్ పెరుగుతుంది. దాని రుచిని మెరుగుపరుస్తుంది. అదనంగా, డిటాక్స్ నీటిలో ఉండే అన్ని యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. డిటాక్స్ వాటర్ శరీరం, సహజ నిర్విషీకరణ ప్రక్రియకు సహాయపడుతుంది. ఇది టాక్సిన్స్‌ను తొలగించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. డిటాక్స్ నీరు తాత్కాలికంగా జీవక్రియ రేటు, కేలరీలను తగ్గిస్తుంది. అర లీటరు నీటిని తాగడం వల్ల జీవక్రియ రేటు 30శాతం పెరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. అలాగే, మంచి మూడ్ స్వింగ్స్‌కు దారితీస్తుంది. డ్రింకింగ్ డిటాక్స్ వాటర్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని పెంచుతుంది. శరీరం, మనస్సును నిర్జలీకరణ దుష్ప్రభావాల నుండి కాపాడుతుంది. దీంతో మెరుగైన జీర్ణక్రియకు సహకరిస్తుంది. డిటాక్స్ వాటర్ తాగడం వల్ల జీవక్రియను వేగవంతం చేస్తుంది. సాధారణ పేగు కదలికలను ప్రోత్సహించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్యకరమైన జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, నిద్రను మెరుగుపరుస్తుంది. డిటాక్స్ వాటర్‌తో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, లివర్ వంటి ముఖ్యమైన అవయవాల్లో పేరుకున్న శుభ్రపరచడంలో సహాయపడుతుంది. చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. ఇది యవ్వన ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది.

**ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నినాదం బాధ్యత వహించదు.**

## పల్లీల పకోడి చేసేద్దామిలా..



పల్లీలు: ఒక కప్పు, బియ్యపు పిండి: పావు కప్పు, శనగపిండి: పావుకప్పు, కారం: ఒక టీస్పూన్, చాట్ మసాలా: అర టీస్పూన్, గరం మసాలా: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నిమ్మరసం: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో పల్లీలు, బియ్యపు పిండి, శనగ పిండి, కారం, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుని పల్లీలకు పిండి బాగా పట్టేలా గట్టిగానే కలుపుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండితో ఉన్న పల్లీలను విడివిడిగా వేస్తూ దోరగా కాల్చుకుంటే కరకరలాడే పల్లీల పకోడి సిద్ధం.

నినాదం అవని 10



## వేసవిలో బీరకాయ

**బీరకాయల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. వీటి గురించి అందరికీ తెలుసు. కూరగాయల్లో నీటి శాతం అధికంగా లభించే కూరగాయల్లో ఇవి కూడా ఒకటి. ఇతర కూరగాయలతో పోల్చితే బీరకాయల్లో నీటి శాతం అనేది ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారైనా బీరకాయను తినవచ్చు. బీరకాయలో శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. అదే విధంగా ఫైబర్ కూడా ఉంటుంది. బీరకాయ తింటే ఈజీగా డైజెస్ట్ అవుతుంది. ఇలాంటి బీరకాయను ఈ మండే ఎండల్లో తింటే.. ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపు ణులు చెబుతున్నారు. బీరకాయను సమ్మర్‌లో తింటే చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వాటిల్లో కొన్ని ఇప్పుడు మనం తెలుసుకుందాం.**

**శరీరం హైడ్రేట్ అవుతుంది:** బీరకాయలో నీటి శాతం అనేది ఎక్కువగా లభిస్తుంది. వేసవి కాలంలో బీరకాయ తినడం వల్ల శరీరం డీ హైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. అంతే కాకుండా బీరకాయలో కూలింగ్ గుణాలు ఉన్నాయి. కాబట్టి బీరకాయ తింటే.. శరీరంలో హీట్ తగ్గి చల్లగా రీఫ్రెష్‌గా ఉంటుంది. రోజంతా హైడ్రేటింగ్‌గా ఉంచుతుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది:** వేసవి కాలంలో బీరకాయ తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. బీరకాయలో ఉండే పోషకాల కారణంగా నీరసం, అలసట దరి చేరకుండా ఉంటారు. వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది.

**బరువు నియంత్రణలో ఉంటుంది:** బీరకాయ తింటే బరువు అనేది నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలి అనుకునేవారు బీరకాయను తమ డైట్‌లో చేర్చుకోవచ్చు. ఎందుకంటే ఇందులో ఫైబర్, నీటి శాతం ఎక్కువగా ఉంటాయి. క్యాలరీలు అనేవి తక్కువగా ఉంటాయి. వీటి కారణంగా బరువు పెరగకుండా ఉంటారు.

**షుగర్ లెవల్స్ కంట్రోల్:** డయాబెటీస్ ఉన్నవారు బీరకాయ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అనేవి కంట్రోల్ అవుతాయి. కాబట్టి షుగర్ వ్యాధి ఉన్నవారు బీరకాయ తింటే చాలా మంచిది.

**చర్మం జుట్టు ఆరోగ్యం:** బీరకాయలో విటమిన్స్, మినరల్స్ మెండుగా లభిస్తాయి. కాబట్టి ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాక్నే, సన్ ట్యాన్ తొలగించి, వృద్ధాప్య ఛాయలు రాకుండా ఆపుతుంది. అదే విధంగా బీరకాయ తింటే హెయిర్ ఫాల్ సమస్య కూడా కంట్రోల్ అవుతుంది. అంతే కాకుండా జుట్టు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది.

---

మార్కెట్

## ఏపీకి కేంద్రం గుడ్‌న్యూస్..

### త్వరలోనే రానున్న 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు!



కేంద్ర ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ మరో కానుక ప్రకటించింది. త్వరలోనే 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందించేందుకు ఆమోదం తెలిపింది. పీఎం-ఇ-బస్ సేవా పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర సర్కార్ ప్రవేశపెడుతోంది. మొత్తం 20 వేల కోట్లతో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తీసుకొస్తోంది. వివిధ రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు కాంట్రాక్టర్ల ద్వారా వీటిని నడపనున్నారు. ఈ పథకాన్ని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ పర్యవేక్షిస్తుంది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 11 ప్రధాన నగరాలు ఈ పథకానికి అర్హత సాధించాయి. ఈ 11 నగరాల్లో మొత్తం 1,050 ఎలక్ట్రిక్ బస్సులను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. పూణేకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ ఈ టెండర్ దక్కించుకుంది. తొలి దశలో వస్తున్న 750 బస్సుల్లో 100 బస్సులు విశాఖపట్నంకు మంజూరు కాగా అందులో 50 సింహపురి డిపోకు, 50 గాజువాక డిపోకు కేటాయించారు. విజయవాడకు మరో 100 బస్సులు కేటాయించారు. గుంటూరుకు 100 బస్సులు, నెల్లూరుకు 100, కర్నూలుకు 50 బస్సులు వస్తున్నాయి. ఇక కాకినాడ, రాజమండ్రి, కడప, అనంతపురం డిపోలకు 50 బస్సుల చొప్పున మంజూరయ్యాయి. తిరుపతి, మంగళగిరి డిపోలకు చెరో 50 బస్సుల కేటాయించారు. ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లను ఆయా డిపోల్లోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ బస్సుల్లో రెండు కేటగిరీలున్నాయి. ఒకటి 12 మీటర్ల పొడవు, మరొకటి 9 మీటర్ల పొడవు కలిగి ఉన్నాయి. వీటిలో 9 మీటర్ల పొడవు ఉన్న బస్సులకు కిలోమీటర్‌కు 62.17 రూపాయల చొప్పున సదరు కాంట్రాక్టర్‌కు ఆర్టీసీ చెల్లిస్తుంది. ఇక 12 మీటర్ల పొడవు ఉన్న బస్సుకు కిలోమీటర్‌కు 72.55 రూపాయల చొప్పున ఆర్టీసీ చెల్లిస్తుంది. కొత్త బస్సులు రానున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బంది నియామకం పైనా ఏపీఎస్ఆర్టీసీ దృష్టి సారించింది. డిపోల్లో అవసరమైన వారి నియామకం ఏ ప్రాతిపదికన చేయాలనే విషయమై త్వరలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, దశలవారీగా కేంద్రం నుంచి మరిన్ని వాహనాలు రానుండటంతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని డిపోలనూ సిద్ధం చేయాలని ఆర్టీసీ భావిస్తోంది. ఇకపై సంస్థలో డీజిల్, సీఎన్?జీ వాహనాల కొనుగోలు నిలిపివేసి, అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలనే ప్రవేశపెట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు దశలవారీగా అన్ని బస్సులనూ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని నిర్ణయించిదంది ఏపీఎస్ఆర్టీసీ.

## అమ్మకాల్లో చేతక్ ఈవీ నయా రికార్డులు...

### ఒక్క నెలలో వృద్ధి ఎంతంటే?

బజాజ్ ఆటో కంపెనీ సంబంధించిన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈ-స్కూటర్‌గా నిలిచింది. మార్చి 2025లో అమ్మకాలు 34,863 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ విజయం స్థిరమైన మొబిలిటీ సొల్యూషన్స్ వైపు స్పష్టమైన వినియోగదారుల ధోరణిని తెలియజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో బజాజ్ ఆటో వ్యూహాత్మక విధానాన్ని అవలంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో మార్చి 2025లో బజాజ్ ఆటో చేతక్ కోసం ఇప్పటివరకు అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. ఈ ఒక్క నెలలోనే 34,863 యూనిట్లను పంపిణీ చేసింది సగటున రోజుకు 1,124 బజాజ్ చేతక్ స్కూటర్లు దేశంలో అమ్ముడయ్యాయి. ఈ అత్యుత్తమ పనితీరు ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వార్షిక అమ్మకాలకు దోహదపడింది. ఇప్పటిదాకా బజాజ్ చేతక్ ఈవీ మొత్తం అమ్మకాలు 230,761 యూనిట్లను అధిగమించాయి. ఇది గత సంవత్సరం 1,06,624 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 116 శాతం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. బజాజ్ ఆటో కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో 20 శాతం మార్కెట్ వాటాను నివేదించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 11 శాతం నుంచి దాదాపు రెట్టింపు అయ్యింది. ఈ పెరుగుదలకు ఈ సంవత్సరం తీసుకున్న అనేక చురుకైన చర్యలు కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా డిసెంబర్ 2024లో కొత్త 35 సిరీస్‌ను ప్రవేశపెట్టడం వల్ల వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. టీవీఎస్ టీవీఎస్ రెండవ అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారుగా ఉంది. టీవీఎస్ ఐక్యూబ్ అమ్మకాలు 30,453 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 23 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో టీవీఎస్ 2,37,551 యూనిట్లను విక్రయించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో



1,83,189 యూనిట్లతో పోలిస్తే 30 శాతం పెరిగి 21 శాతం మార్కెట్ వాటాను సాధించింది.

ఓలా ఎలక్ట్రిక్... ఓలా ఎలక్ట్రిక్ మూడు సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో అగ్రగామిగా ఉంది. మార్చి 2025లో ఇది 23,430 యూనిట్లను విక్రయించింది. అంటే మార్కెట్‌లో 18 శాతం వాటాను కైవసం చేసుకుంది. ఫిబ్రవరిలో నాలుగో స్థానానికి పడిపోయిన తర్వాత తిరిగి మూడో స్థానాన్ని పొందింది.

ఏథర్ ఎనర్జీ... మార్చి 2025లో ఏథర్ ఎనర్జీ 15,446 ఈ-స్కూటర్లను విక్రయించి 12 శాతం మార్కెట్ వాటాతో 4వ స్థానంలో నిలిచింది. ఈ కంపెనీ మొత్తం 1,30,913 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం పెరుగుదల, 11.40 శాతం మార్కెట్ వాటాను సాధించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 11.50 శాతం నుంచి కొద్దిగా తగ్గింది.

హీరో మోటోకార్ప్... హీరో మోటోకార్ప్ 2025 ఆర్థిక సంవత్సరంలో 7,977 యూనిట్ల రికార్డు నెలవారీ రిటైల్ పనితీరును సాధించింది. అక్టోబర్ (7,350 యూనిట్లు), నవంబర్ 2024 (7,344 యూనిట్లు)లను అధిగమించింది. దీనితో మొత్తం 48,668 యూనిట్లకు చేరుకుంది, ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 175 శాతం గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది.

## మైనర్లకు వాహనం ఇస్తే చట్టపరమైన చర్యలు


### హైదరాబాద్‌లో అమల్లోకి నూతన

హైదరాబాద్ నగర రోడ్లపై మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలకు కారణమ వుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ అంతటా ఈ ప్రమాదకరమైన పద్ధతిని అరికట్టడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు శనివారం నుంచి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ డ్రైవ్ సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన రిజిస్ట్రేషన్ రద్దుతో సహా ఉల్లంఘనదారులపై అవసరమైన చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటారు. మోటారు వాహనాల చట్టం, 1988 ప్రకారం తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడాన్ని నిషేధించారు. మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే వాహన యజమాని, సాధారణంగా తల్లిదండ్రులు లేదా నమోదిత యజమాని కూడా జవాబుదారీగా ఉండాల్సి ఉంటుంది. అలాగే వారు పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడితే 1988 ఎంవీ చట్టంలోని సెక్షన్ 199ఏ ప్రకారం బాల నేరస్థులకు జరిమానా, జైలు శిక్ష విధిస్తారు. అలాగే వాహన రిజిస్ట్రేషన్ 12 నెలల పాటు రద్దు చేస్తామని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ఇది కాకుండా బాల నేరస్థుడికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు లెర్నర్స్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హత ఉండదని తెలిపారు. జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్), డి జోయెల్ డేవిస్ తల్లిదండ్రులు, సంరక్షకులు తమ మైనర్



పిల్లలకు వాహనాలు నడపేందుకు ఇవ్వద్దని అభ్యర్థించారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వా రా చట్టాలను ఉల్లంఘించేవారిపై కఠినమైన చట్ట పరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## గ్రోక్ నోటా అదే మాట



భారత్‌పై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ అధికార పగ్గాలు చేపట్టగానే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. భారత్ ఉత్పత్తులపై 27 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ప్రధాని మోదీ దౌత్యం ఫెయిల్ అయ్యిందని, అందుకనే భారత్‌పై అమెరికా సుంకాల మోత మోగించిందని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఇదే విషయమై ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను ప్రశ్నించగా దాదాపుగా ఇవే సమాధానాలు వచ్చాయి. భారత్‌పై సుంకాలు విధించకుండా ట్రంప్‌ను నిలువరించడంలో ప్రధాని మోదీ ఫెయిల్ అయ్యారా? అంటూ ఓ నెటిజన్ 'గ్రోక్'ను ప్రశ్నించగా.. భారత్‌పై అమెరికా సుంకాలను పూర్తిగా నివారించలేకపోవడం ప్రధాని మోదీ వైఫల్యంగానే చూడవచ్చని గ్రోక్ వివరించింది. యూఎస్-ఇండియా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా నుంచి దిగుమతి అయ్యే హై-ఎండ్ మోటార్ సైకిల్స్‌పై 20 శాతం మేర, బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 50 శాతం మేర భారత్ తగ్గించిందన్న గ్రోక్ ఈ అంశంలోనే ఫిబ్రవరిలో మోదీ స్వయంగా ట్రంప్‌తో భేటీ అయినట్టు గుర్తు చేసింది. ఇతర టారిఫ్‌లను సమీక్షించడంతో పాటు రక్షణ పరికరాలను అగ్రరాజ్యం నుంచి కొనుగోలు చేస్తామని మోదీ ఈ సందర్భంగానే హామీనిచ్చినట్టు తెలిపింది. అయినప్పటికీ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గని ట్రంప్ భారత్ ఉత్పత్తులపై 27 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారని తెలిపింది. దీంతో సుంకాల విషయంలో అమెరికాతో ప్రధాని మోదీ దౌత్యం విఫలం అయ్యిందని, ట్రంప్‌ను మోదీ వ్యక్తిగతంగా వెళ్లి కలిసినప్పటికీ ఫలితం ఏమీ దక్కలేదని గ్రోక్ విశ్లేషించింది. మోదీ, ట్రంప్ స్నేహంగా ఉన్నప్పటికీ, భారత్‌పై అమెరికా 27 శాతం సుంకాలు ఎందుకు విధించింది? అంటూ మరో నెటిజన్ గ్రోక్‌ను ప్రశ్నించాడు. దీనికి స్పందిస్తూ.. మోదీకి ట్రంప్ మిత్రుడైనప్పటికీ, 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' వంటి ఈవెంట్లలో ఇరు దేశాధినేతలు పాల్గొన్నప్పటికీ సుంకాల విషయంలో ఇవేమీ పని చేయలేదని 'గ్రోక్' తేల్చి చెప్పింది. 'అమెరికాను మళ్లీ గొప్పగా చేయాల'న్న ట్రంప్ రాజకీయ ఎజెండానే దీనికి కారణంగా వివరించింది. అమెరికా సుంకాల వాతపై ప్రధాని మోదీ మౌనంవహించడంపై 'గ్రోక్'ను ఓ నెటిజన్ ప్రశ్నించగా.. మోదీ మౌనంపై ప్రతిపక్షాలు కూడా విమర్శలు చేస్తున్నాయని గుర్తు చేసింది. ట్రంప్ ఒత్తిడికి మోదీ తలవంచారంటూ విపక్ష పార్టీ నేతలు మండి పడుతున్నారని గ్రోక్ విశ్లేషించింది.

## జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి
### -కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య



గోదావరిఖని ఏప్రిల్ 05 (నినాదం న్యూస్): భారత స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రాం జయంతి నీ ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య. పూజ్య జగ్జీవన్ రాం ఆశయాలు కొనసాగాలి, భావి భారతావనికి ఆయన చేసిన సేవలే స్ఫూర్తిదాయకం అని లావణ్య అన్నారు. దళిత నాయకునిగా కేంద్రంలో ఉన్నత పదవులు నిర్విరామంగా అలంకరించిన మహెూన్నత వ్యక్తిత్వం బాబు జగ్జీవన్ రాం కే సాధ్యం- అని లావణ్య అన్నారు. 118 వ పూజ్య బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను పురస్కరించుకొని మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా పూజ్య బాబు జగ్జీవన్ రాయ్ ఆదర్శవంతమైన సంస్కరణలు తీసుకువచ్చారని అంటరాని తనానికి సమానత్వం కల్పించడం కోసం అహర్నిశలు పనిచేశారని, భారతదేశ పార్లమెంటుకు అత్యధిక సార్లు నిర్విరామంగా విజయం సాధించిన తొలి అభ్యర్థిగా మహనీయులు జగ్జీవన్ రాం చరిత్ర లో నిలిచిపోతారని అన్నారు. ఆయన చేసిన నాటి సంస్కరణలే నేటి భావి భారత తరానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని లావణ్య అన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్‌రాం
### -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



సుల్తానాబాద్,ఏప్రిల్ 05 (నినాదం న్యూస్): సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్రామ్ అని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషన ర్ మహమ్మద్ నియాజ్ కొని యడారు. బాబూజగ్జీవన్ రాం జయంతిని పురస్కరిం చుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూ లమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం పోరా డిన స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక స మానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త, భార త దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్రామ్ సేవలు గొప్ప యని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 05, నినాదం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం 8వ కాలనీ లోని పలు డివిజన్ లలో నిర్వహించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యం భోజనాన్ని 18వ డివిజన్ లోని (మహారాజులు) కాలనీ రాజన్నల వారితో కలిసి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ భోజనం చేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు,డివిజన్ ఇంచార్జ్ దేవనపల్లి చక్రపాణి, డివిజన్ ల కార్పొరేటర్లు శంకర్ నాయక్, సాగంటి శంకర్, ధీరజ్ గౌడ్ , అప్సర్, కుమార్, ఇరికి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి
### -డివిజన్ కార్యదర్శి అశోక్




8 ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 05, నినాదం న్యూస్: సిపిఐ (ఎం-ఎల్) న్యూడె మోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 8వ కాలని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం వద్ద "చత్తీస్ ఘడ్" లో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని "వాల్ పోస్టర్లను" ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా.. లిసిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్‌లి మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపి పార్టీ కి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని, చత్తీస్గడ్ రాష్ట్రంలో పసి పిల్లల నుండి పండు ముసలి వాళ్ళ వరకు వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి, ఆదాని, అంబానీ లాంటి స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అపారమైన కనిజ సంపదను కట్టబెట్టడం కోసం, నక్సలైట్ల ఏరివేత పేరుతో, అమాయక ఆదివాసి గిరిజనులను హతమారుస్తున్నారిని దుయ్యబట్టారు, ఈ విధానాన్ని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, విద్యార్థి, యువత, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని, అదేవిధంగా ఈనెల 8న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే "ప్రజాధర్నా"లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎమ్-ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకురాలు బంద పద్మ, ఎం కాంతయ్య,వీ రాజనర్సు , కుందారపు శారద, ఐ ఎఫ్ టీ యు నాయకులు దుర్గం పోచయ్య, సీ హెచ్ శంకర్, ఎస్ కె రంజాన్,మల్కల లింగయ్య, దుర్గం చంద్రయ్య పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశంలోనే తెలంగాణలో చారిత్రాత్మకం
### -జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్



సుల్తానాబాద్, ఎప్రిల్ 05 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టి న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలో నే తెలం గాణలో చారిత్రా త్మక మని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్న య్య గౌడ్ స్పష్టం చేశారు. శనివారం సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక జవహర్ నగర్ లో ని భారతి,రమేష్, సుగ్లాంపల్లి లోని రేషన్ డీలర్ షాపులలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ, మాట ఇచ్చిన ప్రకారం సన్న బి య్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి రేషన్ షాపులలో అం దిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేకపోతుందనితప్పుడు ప్రచారాలు చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని నెర వేరుస్తామని అన్నారు. ఇప్పటికే ఎ న్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రా వు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిప ల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, సీనియర్అసి స్టెంట్లు వినయ్, సుకుమార్,కాంగ్రెస్ శ్రేణులు సా యిరి మహేందర్,దుగ్యాల సంతోష్ రావు, దున్న పోతుల రాజయ్య, అమిరి శెట్టి రాజలింగు తదిత రులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

- ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష




పెద్దపల్లి, ఏప్రిల్05(నినాదం న్యూస్): మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకె ళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా,1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని,ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని,రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని,1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లా దేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని,అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మనమంతా స్ఫూర్తి పొంది మంచి సమాజం రూపోందించే దిశలో ప్రయాణం సాగించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రి గా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని , అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టి.ఎన్.జి.ఓ.అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ,బీసీ,ఎస్టీ సంఘ,వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



సుల్తానాబాద్, ఎప్రిల్ 05 (నినాదం న్యూస్): ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పెద్దపల్లి బిజెపి జిల్లా అ ధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్ట పరిహారం చెల్లించని యెడల బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే ఇల్లు ము ట్టడిస్తామని హెచ్చరించారు. శనివారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ఉ పాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ, రైతు ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాలతో తీ వ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డి మాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రైతులను పరా మర్శించి మొసలి కన్నీరు కార్చి, సాను భూతిచూ పిస్తున్నారని ప్రభుత్వం నుండి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందించి, రైతుల పట్ల త న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రై తులకు అన్యాయం జరిగితే బిజెపి చూస్తూ ఊరు కోదని రైతులకు న్యాయం చేయకపోతే కాంగ్రెస్ ఎ మ్మెల్యేలను గ్రామాల్లో తిరగనివ్వమని రైతులతో కలిసి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ఏప్రిల్ 6న బిజెపి ఆవిర్భావ దినోత్సవ వే డుకలు, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వ హిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత అంబే ద్కర్ సేవలకు సరైన గుర్తింపు తగిన గౌరవం బిజె పి మాత్రమే కల్పించిందని, పార్లమెంట్ కు పోటీ చేసిన అంబేద్కర్ ని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పా ర్టీదని విమర్శించారు. 2 సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం నేడు అఖండ విజయాలు నమోదు చే స్తూ దేశాన్ని ఏలుతుందని ప్రపంచంలోనే భారతదే శానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో గొప్ప గుర్తిం పు లభించేలా పాలన అందిస్తోందని పేర్కొన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమర గాని ప్రదీప్ కుమార్, జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబస్,కార్యవర్గ సభ్యులు పెద్దల్ల ఐలయ్య, నాయకులు తీగల అశోక్ గౌడ్, దొడ్ల రాజిరెడ్డి, వే ల్పుల ఓదెలు, గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

## మహనీయులకు పార్టీలుండవని చాటి చెప్పాం

- దళితుల ఆకలి తీర్చిన మహనీయుడు జగ్జీవన్‌రాం
- మహనీయుల విగ్రహాలను అపహస్యం చేస్తున్న ఎమ్మెల్యే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ఏప్రిల్ 5 (నినాదం న్యూస్): దేశంలో తెలంగాణా రాష్ట్రంలో మహనీయులకు కులాలు మతాలు పార్టీలు ఉండవనేది నియోజకవర్గంలో 2014లో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేసి చూపించిన చరిత్ర తనకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నా దళితుల ఆకలి తీర్చిన మహనీయుడిగా చూసి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని వునికి పుచ్చుకుని రాజ్యాంగాన్ని అనుసరించి దళితుల ఆకలి తీర్చాడని ఆయన గుర్తు చేశారు. అలాగే మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు విగ్రహాన్ని సైతం ప్రతిష్టించామని తెలిపారు. అయితే ఈనాటికి మహనీయుల విగ్రహాలను మంథని ఎమ్మెల్యే అపహస్యం చేస్తున్నాడని, పుట్ట మధు పెట్టించిన విగ్రహాలను ఎవరూ ముట్టుకోవద్దని, తాకద్దని ఆదేశాలిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గత ఏడాది ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తాము పెట్టిన విగ్రహం వద్దే టెంట్ వేయించి కాంగ్రెస్ పార్టీలోని దళిత బిడ్డలతో గొడవ పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. పవిత్రమైన ఓటు తీసుకుని మన కోసం ఒక్క శాతం కూడా ఆలోచన చేయడంలేదన్నారు. కేవలం ఒక పథకం, ఒక అభివృద్ధి పని చేసి వాటిని చూసి బతకమంటున్నారని ఆయన అన్నారు. 1800ఏండ్ల క్రితమే మన చదువుల గురించి ఆలోచన చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని, ప్రతి మనిషికి ఓటు హక్కు ఉండాలని, రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన వివరించారు. ఇలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే నేటి వరకు వంగి వంగి దండాలు పెడుతున్నామని ఆయన ఎద్దేవా చేశారు. పార్టీలు, కులాలు, మతాలతో సంబంధం లేదని, మన కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయుల గురించి చర్చ జరుగాలన్నారు. మన ఓట్లతో ఒక్క కుటుంబం బాగుపడుతాందని, 78ఏండ్లుగా మన గురించి ఆలోచన చేయని ఆ కుటుంబం గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మాసం మహనీయుల మాసమని, గత ఏడాది మహనీయుల దీక్ష తీసుకోవడం జరిగిందని, ఈసారి కూడా ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి వరకు దీక్ష తీసుకోవడం జరుగుతుందని, బహుజనులు డ్రెస్‌కోడ్‌తో దీక్షలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రను తెలుపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా బలహీనవర్గాలపై ఉందన్నారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో చైతన్యం కోసం, ప్రజాస్వామ్యం కాపాడటం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే





ధర్మారం మార్చి 5 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ధర్మారం మండల కేంద్రం మరియు పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామ రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేస్తామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్న ఆలోచన అన్న చేశారా అని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత %=జ% బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని,పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ అలసత్వం పాటించారదని ఈ సందర్భంగా తెలిపారు. అధికారులు మండల తాసిల్దార్ వకీల్, ఆర్ ఐ వరలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, పత్తిపాక నర్సింగాపూర్ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, కొత్త నరసింహులు, ఏదుల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బద్దం గంగారెడ్డి గంధం మహిపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి కనకయ్య, భూమేష్ కోల శ్రీనివాస్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు తొనికన తిరుపతి గౌడ్ బద్దం మోహన్ రెడ్డి సంజీవరెడ్డి జంబుల రమేష్, నోముల గంగారెడ్డి సౌదా కాంతయ్య, బద్దం ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ
### -ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



సుల్తానాబాద్,ఎప్రిల్ 05 (నినాదం న్యూస్): ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థా పక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అదిలాబాద్ జి ల్లా నుండి ప్రారంభమయ్యే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమమపోస్టర్ను పార్టీ ఆదే శాల మేరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యం లో స్థానిక విశ్రాంతి భవనంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావే శంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ మాట్లా డుతూ లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభ సభ కోసం ఏడవ తేదీన జరగబోయే బైక్ ర్యాలీని విజ యవంతం చేయుట కొరకై పార్టీ నాయకులు కార్య కర్తలు సన్నద్ధం కావాలని శ్రీకాంత్ మహారాజ్ పిలు పునిచ్చారు. అంతేకాకుండా మాభూమి రథయా త్ర కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ మహారాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పా ర్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు మాతంగి రేవంత్ మ హారాజ్,కుక్క అవినాష్ మహారాజ్, ఎదుల్ల శంకర్ మహారాజ్, మీకేష్ మహారాజ్, క్యాధాసి రమేష్ మ హారాజ్, ఆరేపల్లి జయకర్ మహారాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్ ): నస్పూర్ పట్టణంలో శనివారం భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధానీ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, ఎస్ సి సెల్ అధ్యక్షులు గరిసే రామస్వామి, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, మాజీ ఎంపీటీసీ మేడం తిరుపతి,సీనియర్ నాయకులు ఆకునూరి సంపత్,పి. జనార్ధన్, వడ్లకొండ రవి గౌడ్,వీర్ల తిరుమల్ రావు,సాగి ఉపేందర్ రావు,పెద్దపల్లి రామన్న,సుధాకరన్న, మాల్గోజు తిరుపతి పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి

సుల్తానాబాద్, ఎప్రిల్ 05 (నినాదం న్యూస్): జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ క మిటీ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి న్యాతరి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, తిప్పారపు దయాకర్, అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రా మ్ 118 వ జయంతోత్సవ కార్యక్రమం స్థానిక అం బేద్కర్ విగ్రహం వద్ద జగజీవన్రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బా బు జగజీవ న్ రామ్ భారత ప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా పనిచేసే సాహసోపేత నిర్ణయాలు తీసు కున్న ఘనత దక్కిందన్నారు. అంతేకాకుండా అం బేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడం లో అస్పృశ్యతను రూపుమాపడం లో అట్టడుగు వర్గాలు రాజకీయ రంగంలో అభివృద్ధి చెందేందు కు కృషి చేశారని వారు కొనియాడారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- అమాయక రైతులని అలసత్వం వహించొద్దు
- జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపిణీ చేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో పాదయాత్ర చేపట్టి చేపట్టి ప్రజల సమస్యలు తెలుకోవడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డివిజన్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇయ్యడం జరిగింది. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పశ్చిమ నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తూ వస్తున్నాని తెలిపారు. శనివారం పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు 31వ డివిజన్ 49వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టారు.అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యే నాయిని కి పులా బొకే అందించి శాలువా తో సత్కరించారు.

**31వ డివిజన్లో సీసీ రోడ్డు, డ్రైనేజిలకు శంకుస్థాపన**

హన్మకొండ 31 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో వాసవి కాలని, దుర్గాదేవి కాలని, ప్రశాంత్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, డ్రైనేజ్లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.

**49వ డివిజన్లో 50 లక్షలతో సీసీ రోడ్ల కు శంకుస్థాపన**

హన్మకొండ సుబేదారి లోని విడో కాలనిలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏనుగుల మనసా రాం ప్రసాద్ 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, డివిజన్ అద్యక్షుడు అన్వేశ్వరపు సురేందర్, కాలని వాసులు పాల్గొన్నారు.

# హిందూ బంధువులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహోత్సవ పర్వదినమైన శ్రీరామ నవమిని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని పేర్కొన్నారు. ధర్మబద్ద పాలనను కొనసాగించడమే కాకుండా కష్టనష్టాలు ఎదురైనా మనసావాచా జీవిత పర్యంతం ధర్మాన్ని ఆచరించి భావితరాలకు తన జీవితాన్ని ఆదర్శప్రాయం చేసిన దైవ స్వరూపుడు శ్రీరాముడు అని కొనియాడారు. సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారతదేశంలో సుస్థిర పాలనను కొనసాగిస్తూ ప్రపంచ ఆర్థిక ప్రగతిలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు, అవినీతిరహిత పాలనను కొనసాగించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అయోధ్య రామ మందిర నిర్మాణం కోట్లాది ప్రజల ఆరాధ్యదైవమని, అందులో భాగంగా భవ్యమైన దివ్యమైన రామ మందిరాన్ని నిర్మించిన ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత కూడా నరేంద్రమోదీ ప్రభుత్వానిదేనన్నారు.


## బడిబాట కరపత్రం ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి



**మల్లాపూర్, ఏప్రిల్5 (నినాదం న్యూస్):** ప్రాథమిక పాఠశాల రేగుంట ప్రధానోపాధ్యాయులు రూపొందించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని జిల్లా విద్యాధికారి రాము నాయక్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో రేగుంట పాఠశాలకు చెందిన కరపత్రాన్ని తయారు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాల అభివృద్ధికి, పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి మల్లాపూర్ మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారి గంగాధర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్, రేగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. శంకర్ బాబు, జిల్లా వివిధ సంఘాల నాయకులు, ఆనందరావు, రాంచందర్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## కూలీ వర్సెస్ వార్-2




ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్ తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కదుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.

# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న నేషనల్ క్రష్



అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.

# వాల్తేరు వీరయ్యతో పుష్పరాజ్

## - ఎడిట్ వీడియో మెగా ఫ్యామిలీకి కిక్



ఒకప్పుడు మెగా ఫ్యామిలీలో అల్లు ఫ్యామిలీ ఇమిడి ఉండేది. కాని ఇప్పుడు రెండు ఫ్యామిలీలు వేరు వేరు అని, అల్లు అర్జున్ మెగా హీరోగా కాకుండా అల్లు హీరోగానే చెప్పుకుంటున్నాడని ప్రచారాలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా అల్లు వర్సెస్ మెగా రచ్చ గురించి నెట్టింట జోరుగా చర్చ నడుస్తూ ఉంది. ఏ చిన్న ఛాన్స్ దొరికిన సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య విబేధాలు వచ్చాయని దానికి సాక్షం ఫలానా అంటూ ఏవో ఫొటోలు, వీడియోలు చూపిస్తూ ఉంటారు. అయితే తాజాగా నెట్టింట చక్కర్లు కొడుతున్న వీడియో అటు కొణిదెల, ఇటు అల్లు ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇస్తుంది. మెగాస్టార్ రీఎంట్రీ తర్వాత బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 సంక్రాంతికి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేయడంతో పాటు ఫ్యాన్స్‌ని ఎంతగానో అలరించింది. మరోవైపు అల్లు అర్జున్ పుష్ప, పుష్ప2 చిత్రాలతో తన క్రేజ్‌ని మరింత పెంచుకు న్నాడు. బన్నీ క్రేజ్ ఇప్పుడు గ్లోబల్ స్థాయికి చేరింది. అయితే ఓ నెటిజన్ ఇప్పుడు వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలను కలిపి క్రాస్ ఓవర్ వీడియో మాదిరిగా ఎడిట్ చేసాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 'వాల్తేరు వీరయ్య', 'పుష్ప 2' సినిమాలలోని కొన్ని ఇంట్రెస్టింగ్ సీన్స్ తో ఈ వీడియో రూపొందించారు. 'పుష్ప 2' ఇంట్రడక్షన్ సన్నివేశంలో జపాన్ హార్బర్ లో అల్లు అర్జున్ ను వేలాడదీస్తారు. అక్కడికి వచ్చిన చిరంజీవి "వాల్తేరు వీరయ్యని నేనే.. మీరు వెతుకుతున్న గ్యాంగ్ లీడర్ ని నేనే.. మీ కథలోకి నేను రాలేదు. నా కథలోకే మీరందరూ వచ్చారు. నేను ఇక్కడికి అడుగెట్టిందే వీడి కోసం" అని డైలాగ్ చెబుతారు. సీఎం అవ్వడానికి 100 కోట్ల దాకా ఖర్చు అవుతుందని బన్నీతో రావు రమేష్ చెప్పే సన్నివేశం లోకి చిరు వచ్చినట్టుగా క్రియేట్ చేశారు. ఫోటో తీయమని అల్లు అర్జున్ అంటే.. చిరంజీవి కళ్లద్దాలు పెట్టుకోవడం బాగా సింక్ అయింది.ఇక పుష్ప-2 ఇంటర్వెల్ సీన్ లో షెకావత్ కి పుష్పరాజ్ సారీ చెప్పడానికి రెడీ అవుతుండగా.. మధ్యలోకి వచ్చిన వీరయ్య తెలుగులో నాకు నచ్చని పదం అంటూ డైలాగ్ చెబుతాడు. ఇలా సరదాగా వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలతో ఎడిట్ చేసిన వీడియో ఫ్యాన్స్‌ని ఎంతగానో అలరిస్తుంది.

# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్



యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా విషయాలను పంచుకున్నారు.

## అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పిన ఎన్టీఆర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ తాజాగా 'మ్యాడ్ స్క్వేర్' మూవీ సక్సెస్ మీట్ కు గెస్ట్ గా హాజరైన విషయం తెలిసిందే. ఈవెంట్‌లో ఎన్టీఆర్ చాలా హుషారుగా మాట్లాడారు. దేవర హిట్ చేసినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. దేవర మూవీని మీ భుజాలపై మోసి, ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీకోసం నేను ఎప్పటికీ కష్టపడతాను అని అన్నారు. అలానే తన అప్ కమింగ్ చిత్రాలపై క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఇన్ని రోజులు ఎన్టీఆర్ లైనప్‌కి సంబంధించి అభిమానులలో అనేక డౌట్స్ ఉండగా, ఇప్పుడు వాటిపై ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. మ్యాడ్ స్క్వేర్ మూవీ టీమ్ అందరి గురించి తొలుత మాట్లాడిన తారక్.. ఆ తర్వాత సెక్యూరిటీ రీజన్స్ వల్ల దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు అవ్వగా.. ఆ తర్వాత విజయోత్సవ వేడుక జరపాలన్నా కూడా కుదరలేదు అని అన్నారు. ఇక దేవర సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. దేవర సీక్వెల్ క్యాన్సిల్ అయిందని అప్పట్లో టాక్ వచ్చింది. కాని కచ్చితంగా సీక్వెల్ ఉంటుందని తారక్ తెలిపారు. దేవర-2 లేదని అనుకున్న వారందరికీ చెబుతున్నా.. కచ్చితంగా సీక్వెల్ ఉంటుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ మూవీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో దేవర 2కి కాస్త గ్యాప్ ఇచ్చామని అన్నారు. అంటే కొరటాల శివతో దేవర-2, ప్రశాంత్ నీల్ తో ఒక సినిమా.. మొత్తం రెండు చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు.

# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

## - నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ



ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది. ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741